కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
సోమవారం 3, జులై 2023 16 పేజీలు

### ఈటల రాజేందర్ ఇక్కడ...
# వై క్యాటగిరి భద్రత ఎక్కడ..?



2 లో..

# సింగరేణి ఉద్యోగులకు నేడు కొత్త వేజ్‌బోర్డు జీతాల చెల్లింపు

16వ పేజీలో...















# ప్రమాదభీమా చెక్కును అందించిన ప్యాక్స్ చైర్మన్ డా.రాజసుమన్‌రావు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ సుంకిసాని రాజసుమన్‌రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో 6 నెలల క్రితం ప్యాక్స్ సభ్యుడు,రాఘువపట్నం గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ద్విచక్ర వాహన ప్రమాదంలో మరణించడంతో వారి భార్య బుర్ర జమునకు రూ.1 లక్ష ప్రమాద భీమా చెక్కు డా.యస్.సుంకిసాని రాజసుమన్ రావు అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని,రైతులకు కోసం ఆలోచించే వ్యక్తి సిఎం కెసిఆర్ మాత్రమేనని అన్నారు.24 గంటల ఉచిత కరెంటు,రైతుభీమా,రైతుబంధు,రైతు వేదికలు,ప్రాథమిక వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు వెన్నుముకగా నిలిచిన ప్రభుత్వం కేవలం బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు.ప్యాక్స్ ద్వారా ప్రమాదభీమా రూపంలో అందిస్తున్న ఆర్థిక సహాయం పట్ల రైతులు,పాలక వర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి వరకు 4 ప్రమాద భీమా యూనిట్స్ రైతులకు అందించడం జరిగిందని ప్యాక్స్ చైర్మన్ రాజసుమన్‌రావు స్పష్టం చేశారు.కాగా ప్రమాధభీమా రావడానికి కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్,ప్యాక్స్ చైర్మన్ రాజసుమన్‌రావుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేంధర్,చందోళి ప్యాక్స్



చైర్మన్ వెంకటమాధవరావు,గొల్లపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బొల్లం రమేష్,రాఘువపట్నం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతిగౌడ్,ప్యాక్స్ డైరెక్టర్స్ కొలకాని జలేంధర్,సత్యనారాయణరెడ్డి,కచ్చు కొమురయ్య,కార్యదర్శి బి.సుధాకర్‌రావు,రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామంలో నాగమాత దేవాలయ నిర్మాణానికి,గ్రామంలో రూ.3 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,ఎఎంసి చైర్మన్ నక్క రాధరవీంధర్‌రెడ్డి, రైతుబంధు నాయకులు బాల ముకుందం,ఉప సర్పంచ్ బత్తిని మల్లేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె శ్రీనివాస్,నాయకులు అంజన్న,మల్లయ్య,యూత్ అధ్యక్షులు సిలివేరి నాగరాజు,మండల మైనార్టీ అధ్యక్షుడు జహంగీర్,చేను సురేంధర్,గుగ్గిళ్ల శ్రీపాల్,గుగ్గిళ్ల గంగన్న,వార్డు సభ్యులు కట్ల మోహన్,గుగిల్ల బ్రహ్మం,పోడేటి వెంకటేష్,గొర్రె రాయమల్లు,గాదె మధు,కోనాపూరం చంద్రయ్య,బొమ్మిడి కమలాకర్,మెరుగు భీమయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాలలో పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సతీమణీ రాధిక ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఆషాడ మాసంలో గోరింటాకు అలంకరించడం వలన శరీరంలోని అనారోగ్య సమస్యలు,ఇన్ఫెక్షన్లు తొలగిపోతాయని వేసవికాలంలో శరీరంలో పెరిగిన ఉష్ణోగ్రతలు గోరింటాకు చేతులకు అలంకరించడం వలన ఉష్ణోగ్రత తగ్గి ఆరోగ్యం బాగుంటుందని వారు తెలిపారు.పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు జమున మాట్లాడుతూ పిఆర్టీయుటిఎస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల విద్యాధికారి జమున,రాష్ట్ర కార్యదర్శి జమపద్ర అనిత,జిల్లా కార్యవర్గ సభ్యులు వసంత,చందన,ప్రశాంతి,విద్యా,పద్మ,శ్రీదేవి,రాధా లక్ష్మి,సునీత,రచన, లక్ష్మి,సరోజన ,శశికళ,మునీంద్ర, అనిత,శ్రీలత, సంధ్య,రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్రున్ని దర్శించుకున్న

# దేవాలయ శాఖ స్థపతి

**భీమదేవరపల్లి జూలై 2 ప్రభాతవార్త:**

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానంను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లినాయగం ఆదివారం దర్శించుకున్నారు. దేవాలయ ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో స్థపతి వల్లి నాయగమ్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు అర్చకులు నిరర్వహించారు. అనంతరం శేష వస్త్రంతో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈవో సత్కరించడం జరిగింది. అనంతరం ఆలయంలో జరిగే అభివృద్ధి పనులు గూర్చి వివరిస్తూ దేవస్థాన యాగశాల అద్దాల మండపం ఉత్తర రాజగోపాల నిర్మణం అభివృద్ధి పనులకు కావలసిన స్థలాన్ని స్వయంగా స్థపతి పరిశీలించి ఆలయ ఈవోకు చైర్మన్‌కు ఆలయ అభివృద్ధిపై వివరించరారు. ఈ కార్యక్రమంలో ఆలచ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, ఉప ప్రధానార్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, సదానందం, వీరభద్రయ్య శ్రీకాంత్ రమేష్ శివకుమార్ శరత్ చంద్ర సిబ్బంది రవీందర్ సందీప్ శ్రీధర్ రాజు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త- హన్మకొండ:**



ఈ నెల 8వ తేదిన వరంగల్ పర్యటనకు రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాజిపేటలో వ్యాగన్ పరిశ్రమ నిర్మాణానికి శంకు స్థాపన, అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైనాంలో నిర్వహించు బహిరంగ సభకు స్థల పరిశీలన కోసం కళాశాలకు వచ్చిన కేంద్ర పర్యటన శాఖ మంత్రి కిషన్‌రెడ్డి బిజెపి రాష్ట్ర అధనఓఉడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, కేంద్రమంత్రికి సాదరంగా స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సందర్శకుల పుస్తకంలో కళాశాలపై తన అభిప్రాయాన్ని రాసి సంతకం పెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య కళాశాల యొక్క చారిత్రక ఉన్నతిని తెలియజేశారు. ముఖ్యంగా కళాశాలకు వంద సంవత్సరాల చరిత్ర ఉంది ఇందులో చదువుకున్న గొప్ప వారిలో భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పీ.వీనరసింహారావు అని, అంతేగాక ఎంతో మంది రాజకీయ నాయకులు, పరిపాలకులు ఈ కళాశాల పూర్వ విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు ఎంతో చారిత్రక పేరుతో ఉందని 100 సంవత్సరాలు చరిత్ర కళాశాల పేరు తెలియని వారు ఉండరన్నారు. కళాశాలకు వచ్చిన వారిలో బిజెపి హనుమకొండ అధ్యక్షురాలు రావుపద్మ, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, ప్రేమేందర్‌రెడ్డి, ఏనుగుల రాకేష్‌రెడ్డి తదితరులు కళాశాలకు వచ్చిన వారిలో ఉన్నారు.

## మండల రెడ్డి సంఘాల ఐక్యవేదిక సమావేశం

### హాజరైన మండల రెడ్డి కుల బంధువులు



**హసన్‌పర్తి జూలై 2 ప్రభాతవార్త:**

హసన్‌పర్తి మండల రెడ్డి సంఘాల ఐక్యవేదిక మండల సమావేశం స్థానిక ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి అర్జుల కిషన్ రెడ్డి, చందుపట్ల నరసింహారెడ్డి, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రకటిస్తూ రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఉమ్మడి మండల అధ్యక్షడిగా వీసం సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వీసం రవీందర్ రెడ్డి, బండ సాయి రెడ్డి, యూత్ అధ్యక్షునిగా బండ దేవేందర్ రెడ్డి కోశాధికారిగా చిదరాల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా పాడి మల్లారెడ్డి, తోకల ఆది రెడ్డి, ఇనుగాల రామ్ రెడ్డి, చల్లా రాంరెడ్డి, కాందాటి సంజీవరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా బైరి మధుకర్ రెడ్డి, కందరకుంట్ల రాజిరెడ్డి, బండ దేవేందర్ రెడ్డి, కంవనకుంట్ల జితేందర్ రెడ్డి, సూదుల ప్రభాకర్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా పెద్ది మలరెడ్డి, కుందూరి సాంబ రెడ్డి బండ రత్నాకర్ రెడ్డి, బండ జీవన్ రెడ్డి, డిల్లా ఉదయ రెడ్డి, చల్ల గోపాల్ రెడ్డి, మండల సోషల్ మీడియా కమిటీ ఇన్చార్జిగా విలుగటి నరేందర్ రెడ్డి, వీసం అనిల్ రెడ్డి ముఖ్య సలహాదారుల వీసం కరుణాకర్ రెడ్డి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కుల బంధువులకు శుభాకాంక్షలు తెలుపుతూ మండలం రెడ్డి కులం అభివృద్ధికి సంయుక్త పోరాటాలు చేయాలనీ ఎకగ్రీవ తీర్మానం చేసినట్లు ప్రకటించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2001-2002వ విద్యా సంవత్సరంలో మహర్షి విద్యాలయంలో పదవ తరగతి చదివినన పూర్వ విద్యా ర్థులు, వారికి విద్యా బుద్ధులు నేర్పిన గురువులతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించి, అందరి యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. రోజంతా ఆట పాటలతో సందడిగా గడిపారు. సహపంక్తి భోజనాలు చేసిన అనంతరం గురువులను శాలువాలతో సత్కరించి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇక నుంచి అప్పుడప్పుడు అందరూ కలుసుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని, ఆపద, సంపదలలో అప్పుడప్పుడూ ఒకరికి ఒకరం అండగా నిలవాలని, తమ బ్యాచ్ తరుపున సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, వారి, ముషిరోద్దీన్, కూర సంతోష్, మాధవి, వసూమతి తదితరులు పాల్గొనగా, విద్యార్థులు కుడుకల జనార్ధన్, సంజీవ్, రాము, కమల్, శ్రీనివాస్, కనకాచారి, సుధీర్, మానస, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్

### - గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలింపు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ మానవత్వాన్ని చాటుకున్నారు. అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఎండి.ఖాదర్ ద్విచక్ర వాహనంపై వస్తూ అదుపు తప్పి అడవీ శ్రీరాంపూర్-ముత్తారం ప్రధాన రహదారి అయిన గ్రామ పంచాయతీ ఆవరణలో కిందపడిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ చిగురు విద్యాసాగర్, బొడ్డు సారయ్య అనే వ్యక్తుల సహాయంతో హుటాహుటిన ఖాదర్ను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. తీవ్రంగా గాయపడ్డ ఖాదర్కు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు. ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరి మానవత్వాన్ని చాటుకున్న సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, సహాయం చేసిన చిగురు సాగర్, బొడ్డు సారయ్యను పలువురు అభినందించారు.

## వొకేషనల్ కోర్సులకై మహిళల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వివిధ వొకేషన్ కోర్సుల్లో శిక్షణ పొందుటకై మహిళలు దరఖాస్తులను సమర్పించాలని సింగరేణి ఆర్జీ 2 డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను సింగరేణి సేవా సమితి ఆర్జీ 2 ఆధ్వర్యంలో నిర్వహించే వొకేషన్ కోర్సులైన టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు నేర్చుకోవాలనే ఆసక్తి గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర ప్రభావిత గ్రామాల మహిళల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులతోపాటు విద్యార్హత సర్టిఫికేట్స్, ఆధార్ కార్డు జిరాక్స్, 3 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు జత చేసి జిఎం కార్యాలయంలో అందజేయాలని, మరిన్ని వివరాలకొ పర్సనల్ డిపార్ట్మెంట్లో సంప్రదించాలని, దరఖాస్తుల ఆఖరు తేదీ 15.07.2023 శనివారం లోపు అందజేయాలని తెలిపారు.

## మగువ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని కల్యాణ్ నగర్లో శనివారం రాత్రి గోదావరిఖని లయన్స్ క్లబ్ మగువ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీవాణి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కరోనా సమయంలో మృతి చెందిన గోదావరిఖని డాక్టర్లు రాజం, భూమారెడ్డి తదితరులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, రామగుండం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, డాక్టర్లు నిరంజన్, సుదర్శన్, సురేంద్ర నెహ్రూ, దయానంద్ గాంధీ, వెంకటేశ్వర్లు, క్యాస శ్రీనివాస్, కంది శ్రీనివాస్ రెడ్డి, కెటికె వై.లక్ష్మీవాణి, అనిల్ కుమార్ దంపతులు, వనజా రాపోలు, సంక్షేమ రెడ్డిలతోపాటు పోస్ట్ మాస్టర్ వేణుగోపాల్‌కు శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో లయన్ మగువ సభ్యులు భీమన, సుష్మా, పద్మ, భాగ్యలక్ష్మి, అనిత, జ్యోతి, సంతోష, భవానీ, సద్గుణ, లక్ష్మీతోపాటు సీనియర్ రామగుండం లయన్స్ క్లబ్ సభ్యులు బంక రామస్వామి, తిలక్ చక్రవర్తి తదితరులున్నారు.

## దళిత యువతి శేజల్‌కు న్యాయం చేయండి

### - డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి రాజారత్నం

గోదావరిఖని, ప్రభాతవార్త.



బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకోవాలని, గత రెండు నెలలుగా ఆందోళన చేస్తున్న దళిత యువతి శేజల్‌కు న్యాయం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మద్దెల దినేష్, ఎర్రల రాజయ్యలు ఒక సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే చిన్నయ్య లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, ఆయనపై చర్యలు తీసుకోవాలని గత రెండు నెలలుగా బెల్లంపల్లితోపాటు ఢిల్లీలో పార్లమెంట్ ముందు నిరసన దీక్ష చేపట్టిన శేజల్‌కు ప్రభుత్వం గానీ, అధికారులు గానీ పట్టించుకోక పోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వేధింపులకు గురి చేస్తున్న ఎమ్మెల్యేపై చర్యలు తీసుకొని, దళిత యువతి శేజల్‌కు న్యాయం చేయాలని వారు డిమాండ్‌చేశారు. లేకపోతే దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## టెక్నీషియన్‌లకు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అంగీకరించిన యాజమాన్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో పని చేస్తున్న నాలుగు బ్యాచ్‌ల ఇపి ఫిట్టర్ ట్రైనీలు, ఇపి ఎలక్ట్రిషియన్ ట్రైనీల కోసం వెబ్ కౌన్సెలింగ్ ఇప్పటికే ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేసి డిపార్ట్‌మెంటల్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించి, వారికి పోస్టింగ్‌లు ఇవ్వడానికి, అంతర్గత బదిలీలు కోరుకునే సీనియర్ టెక్నీషియన్‌లకు కూడా డైరెక్టర్ పా మొత్తం 4 బ్యాచ్‌లకు ఈ నెలలో త్వరలో వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించడానికి అంగీకరించారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ఎఐటియుసి సీనియర్ నాయకులు శేషయ్య ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నీషియన్స్‌కు ఎఐటియుసి అండగా ఉంటుందని, ఎఐటియుసి కృషి ఫలితంగా అందరికీ ఒకసారి వెబ్‌కౌన్సెలింగ్ నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన ఊట్ల శ్రీధర్ ప్రమాదానికి గురై కాలు విరిగి బాధ పడుతుండగా మంథని మున్సిపల్‌చైర్ పర్సన్ పుట్ట శైలజ ఆదివారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట గ్రామ సర్పచ్ నెత్తెట్ల మహేందర్ యాదవ్, పలువురు నాయకులున్నారు.

## టిసి, మెమో అడిగినందుకు దాడి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రావూస్ స్కూల్‌లో చదువుతున్న తమ పిల్లలకు సంబంధించిన టిసి, మెమో ఇవ్వాలని అడిగినందుకు తమపై దాడికి పాల్పడ్డారని గోదావరిఖని సప్తగిరి కాలనీకి చెందిన నేరెళ్ల కల్యాణి రమేష్ ఆరోపించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. తమ పిల్లలకు సంబంధించిన టిసి, మెమో ఇవ్వాలని పాఠశాలకు వెళ్లి అడుగగా, స్కూల్ ప్రిన్సిపాల్ సాధన, ఆమె భర్త గాంధీ, 15 మంది స్కూల్ స్టాఫ్ తమను నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతూ, దాడి చేశారని ఆరోపించారు. ప్రిన్సిపల్ భర్త గాంధీ తాను గతంలో మర్డర్ చేశానని, ఇప్పుడు ఇంకొక మర్డర్ చేస్తానని, నన్ను అడిగే వాడు.. ఆపే వాడు లేడని ఇష్టం వచ్చినట్లు మాట్లాడి మెడలు పట్టి తమను గెంటారని అన్నారు. తమకు న్యాయం చేయాలని, గాంధీ నుంచి తమకు ప్రాణ హానీ ఉందని, తమకు రక్షణ కల్పించాలని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లోఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

### - ఆశ్రమంకు నిత్యవసర సరుకుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు చీకటి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెలకు సరిపడా నిత్యవసర సరుకులను ఆశ్రమానికి అందించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. బిజెపి నాయకులు చీకటి ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఏగోలపు సదయ్య గౌడ్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, 2024వ సంవత్సరంలో బిజెపిలో ఉన్నతమైన పదవులను ఆయన పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ఇల్లందుల అంజి గౌడ్, శంకరి శ్రీకాంత్ గౌడ్, మార్క రాకేష్ గౌడ్, ఏరుకొండ సాయి, రేగుల అనిల్, మాదాసు హరీష్, మామిడిశెట్టి వెంకన్న తదితరులున్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే ఈటెల

జమ్మికుంట, ప్రభాతవార్త.



జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాను ఆదివారం హుజూరాబాద్ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ నాయకుడు ఈటెల రాజేందర్ సందర్శించారు. దర్గా కమిటీ అధ్యక్షులు ఇగ్బాల్ దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఈటెలకు ఘన స్వాగతం పలికారు. చాదర్లు నెత్తిన ఎత్తుకొని దర్గాలోని సమాధులకు కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. దర్గా కమిటీ అధ్యక్షులు ఇగ్బాల్, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు ఇగ్బాల్, దర్గా కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



మండలంలోని రాంరావుపల్లె గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధిగా ఉన్న ఎస్సీ మాల సామాజికవర్గానికి చెందిన బద్ది నర్మదరవిబాబు (తమపై) అదే గ్రామానికి చెందిన సర్పంచ్ ఎగర్ల లక్ష్మీరమేష్‌లతో పాటూ అతని అనుచరులు దాడి చేశారని, దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బద్ది నర్మదరవిబాబులు కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వీడియోలు ట్రోల్ చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సా రెప్పే భూమిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా గ్రామ పంచాయితీ నిర్మిస్తు ఎస్సీలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. అక్రమ నిర్మాణాలను తహశీల్దార్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బహుజన గళం నాయకులు లింగంపల్లి నరేష్, నాయకులు నరేష్, రాజేష్, శ్రీకాంత్, క్రిష్ణమూర్తి, మనోజ్, సుమన్, మల్లేష్, రంజిత్, శోభన్, సుతారి రాములు పాల్గొన్నారు.

## కిషన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన తిరుపతిరెడ్డి

కథలాపూర్, ప్రభాతవార్త



కిషన్ కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కిషన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన రిక్కల తిరుపతిరెడ్డిని నియమిస్తూ జిల్లా కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి ఉత్తర్వుల జారీ చేసి నియామకపత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియమాకానికి సహకరించిన మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, జిల్లా కిష్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దేవారెడ్డి, వెలిచాల సత్యనారాయణ, రాష్ట్ర ఫిషర్మెన్ కాంగ్రెస్ కార్యదర్శి కల్లెడ గంగాదర్, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాథ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఆకుల శంకర్, ఉప సర్పంచ్ పుంద్ర నారాయణరెడ్డి, తిరుపతిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్‌లో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్ఎఫ్‌సిఎల్‌లోని సెంట్రల్ స్టోర్‌లో పని చేస్తున్న కార్మికులు ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్ కార్మికుల కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై యూనియన్‌లో చేరారు. యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ వారికి ఆదివారం యూనియన్ కండువలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయడంలో రాజీలేని పోరాటం చేస్తున్నామని, కార్మికుల జీతాల పెరుగుదలకు, కార్మికుల సంక్షేమం, పని స్థలాలలో పని ఒత్తిడి నిర్మూలనకు పాటు పడుతున్నామని, కార్మికులందరూ ఐకమత్యంతో ఉండి సమస్లయ సాధన కోసం ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్‌ను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గజబింకర్ రమేష్, పార్వతి సతీష్, జంగం క్రిష్ణ, బొంకూరి తిరుపతి, కొంతం రాములు, ఎర్రవేనా కనకయ్య, రవి, దూడపాక కుమారస్వామి తదితరులున్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఆర్యవైశ్యుల చిరకాల కోరికైన ఆర వ్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, పేద ఆర్యవైశ్యులకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేయాలని జిల్లా ఆర్యవైశ్య నాయకులు మహంకాళి రాజన్న, కంటాల శ్రీనివాస్, జక్కు పద్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు జరిగిన ఒకరోజు నిరాహారదీక్షలో జిల్లా ఆర్యవైశ్య నాయకులతో కోరుట్ల నియోజకవర్గ ఆర్య వైశ్య రాజకీయ కమిటీ కన్వీనర్ మానుక ప్రవీణ్‌కుమార్, కోరుట్ల ఆర్య వైశ్య సంఘ నాయకులు సంఘీభావం తెలిపి, నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాతవార్త.



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఇంక్లిన్ బస్తికి చెందిన సముద్రాల రాజేష్ (41) అనే వ్యక్తి రైలు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు టెంట్ హౌస్‌లో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని, హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో బంధువు చనిపోతే అంత్యక్రియలకు హాజరై తిరుగు ప్రయాణం కొరకు శనివారం రాత్రి జమ్మికుంట రైల్వే స్టేషన్‌కు వెళ్లి 3వ నెంబర్ ప్లాట్ ఫారంపై ఆగి ఉన్న గూడ్స్ రైలు బండి కింద నసుంచి వెళ్లి ప్లాట్ ఫాం ఎక్కే ప్రయత్నం చేయగా, ఆ గూడ్స్ ట్రైన్ కదలగా అదుపు తప్పి ట్రైన్ కింద పడి రెండు చేతులు తెగిపోయాయని, చికిత్స కోసం 108 అంబులెన్స్ ద్వారా హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, కొడుకు, కూతురు కలదు. మృతుని భార్య సముద్రాల సత్తమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి.తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపిలో పది మండలాలకు ఎనిమిది మంది అధ్యక్షుల నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి రామగుండం నియోజక వర్గంలో పది మండలాలకు ఎనిమిది మంది మండల అధ్యక్షులను పార్టీరామగుండం అసెంబ్లీ కన్వీనర్‌పిడుగు క్రిష్ణ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ నియమిస్తూ, ఆదివారం శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఉత్తర్వులను అందజేశారు. పాలకుర్తి మండల అధ్యక్షులుగా పత్తి సంజీవ్, అంతర్గాం అధ్యక్షులుగా మాడ నారాయణ రెడ్డి, యైటింక్లయిన్ కాలనీ అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్ గౌడ్, మల్యాపూర్ అధ్యక్షులుగా మిట్టపల్లి సతీష్ కుమార్, రామగుండం అధ్యక్షులుగా సంపంగి శ్రీనివాస్, ఎల్‌బినగర్ అధ్యక్షులుగా తుమ్మల చంద్రశేఖర్ గౌడ్, 5వ ఇంక్లయిన్ అధ్యక్షులుగా కర్రావుల డేవిడ్, గౌతమీనగర్ అధ్యక్షులుగా గుడిసెల కమల్ గౌడ్‌గా నియమితులయ్యారు. కార్యక్రమంలో నాయకులు ఇస్తారా సురేష్, వడ్డెపల్లి రాంచందర్, మంచికట్ల బిక్షపతి, మాతంగి రేణుక, మామిడి వీరేశం, మంద శ్రీనివాస్ తదితరులున్నారు.

## వృద్ధులకు చేయూత, అల్పాహారం పంపిణీ చేసిన మాజీ జడ్పిటిసి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని మోహినికుంట గ్రామంలో చేపట్టిన వృద్ధులకు చేయూత కార్యక్రమంలో భాగంగా మోహినికుంట వాస్తవులు, మాజీ జడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్ ఆదివారం సాయంత్రం వృద్ధులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని వృద్ధులు ఎవరూ కూడా వృద్ధాప్యంలో ఒంటరిననే భావన రాకుండా వారికి కాలక్షేపంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించేలా వృద్ధులకు చేయూత అనే కార్యక్రమం ద్వారా వారందరినీ ఒక చోట చేర్చి ప్రతీ రోజూ సాయంత్రం వారికి టీ స్నాక్స్ అందించే కార్యక్రమాన్ని మా గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అందులో భాగంగా ఈ రోజు కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులు మాజీ జడ్పిటిసి యాదగిరి గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణోజు పరిదిపేట వెంకటేష్ తదితరులున్నారు.




## ఆషాడ గోరింటాకు సంబరం

కోరుట్ల, ప్రభాతవార్త



ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆర్పీలు ఎంతో ఆనందంగా గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య మాట్లాడుతూ ఆషాడ మాసం అనగానే గుర్తుకు వచ్చేది గోరింటాకని, మన ఆరోగ్యపరంగా గోరింటాకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆషాడ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తుండడంతో వర్షాల వల్ల సూక్ష్మక్రిములు పెరిగి, అంటురోగాలు వ్యాపించడం, వాతావరణం చల్లబడడం జరుగుతుంటుందని, ఈ గోరింటాకుతో అంటు వ్యాధులు వ్యాపించకుండా చూస్తుందని, ఒంట్లో వేడి అలాగే తగ్గకుండా వాతావరణానికి శరీరం మారకుండా సమతుల్యంగా ఉంచుతుందన్నారు. ఈ గోరింటాకుతో రోగ నిరోదకశక్తి పెరుగుతుందని, గోరింటాకు రసంలో యాంటీ బ్యాక్టీరియా లక్షణాలుంటాయన్నారు. గోరింటాకు పెట్టుకున్న చేతులతో తిరేటప్పుడు నోటి ద్వారా క్రిములు వెళ్లకుండా కాపాడుతుందని, ఈ గోరింటాకుకు ఒత్తిడిని తగ్గించే లక్షణం సైతం ఉంటుందన్నారు. ఆషాడ మాసం సందర్భంగా మహిళలంతా గోరింటాకు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, కౌన్సిలర్లు రుద్ర సుజాత, బలిజ పద్మ, కోఆప్షన్ సభ్యులు, మహిళలు, ఆర్పీలు పాల్గొన్నారు.

## మోదీ తొమ్మిదేళ్ల పాలనపై అవగాహన

కథలాపూర్, ప్రభాతవార్త



ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిపై మండలంలోని సిరికొండ, తక్కళ్లపల్లి గ్రామాల్లో బీజేపీ మండల శాఖ, బూత్ కమిటీల ఆధ్వర్యంలో బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి బీజేపీ స్టిక్కర్లను గోడలకు అతికించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి పనులు, చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పక్కా ప్రణాళికతో నరేంద్రమోదీ రైతుల సంక్షమం కోసం కృషి చేస్తున్నారని, దేశం కోసం, ధర్మం కోసం పాటుపడుతున్న పార్టీ బీజేపీయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జి జశ్వంత్, మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, గాంధారి శ్రీనివాస్, బద్రి సత్యం, వెంకటేవ్వర్‌రావు, మల్యాల తిరుపతి, ప్రతాప్, సునీల్, సత్యం, గంగారెడ్డి, లింగారెడ్డి, నవీన్‌గౌడ్, రాజు, జైపాల్‌రెడ్డి, నూతన్, రాజేశ్వర్‌రెడ్డి, లింగారెడ్డి, మహేష్, రాజేష్, ప్రమోద్, శ్రీకర్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## పూసల కుల సంఘానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో పూసల కుల సంఘానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు జిల్లా పూసల కుల సంఘం నాయకులు వినతిపత్రం అందించారు.జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు.అలాగే భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య నాయకులు కూడా జిల్లా కేంద్రంలో సంఘ భవనానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూసల సంఘం కుల పెద్దలు సభ్యులు ఉన్నారు.

## పొంగులేటిని సన్మానించిన గజ్జెల స్వామి

**కాంగ్రెస్‌లో చేరికపై అభినందనలు తెలిపిన స్వామి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి సన్మానించి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా అభినందనలు తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనగర్జన సభకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆదివారం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పెద్ద ఎత్తున తన భారీ అనుచరులతో కాంగ్రెస్ పార్టీ చేరి తెలంగాణలో పార్టీకి మరింత బలాన్ని ఇచ్చారని స్వామి కాంగ్రెస్ సభకు హాజరై స్వయంగా శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అభినందించారు.స్వామి వెంట అయితరవేణి కొమురయ్య,నందిరెడ్డి,గొల్లపల్లి సంతోష్ తదితరులున్నారు.

# వైభవంగా వాణినగర్ పద్మశాలి పోచమ్మ బోనాలు

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ పద్మశాలి పోచమ్మ బోనాల ఉత్సవం ఆదివారం వైభవంగా జరిగింది.ప్రతి ఇంటి నుంచి ఒక బోనం ఎత్తుకున్న మహిళలతో బోనాల సందడి నెలకొంది. తెల్లవారుజామున నుంచే బోనాలను తీర్చిదిద్దిన స్థానిక మహిళలు పెద్ద ఎత్తున అమ్మ వారికి బోనాలను సమర్పించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లు ప్రత్యేక పూజలు జేశారు. భక్తి పారవశ్యాలతో నిండిన వాతావరణంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతలు బోనం ఎత్తుకొని అక్కడి పండుగకు



మరింత శోభను తెచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అన్ని కులాల సభ్యులు పోచమ్మ బోనాలను తీయడం దశాబ్దాలుగా వస్తున్న ఆన వాయితీ, పోచమ్మ బోనాలను తీసి తమ మొక్కు లను సమర్పిస్తూ పండుగలా జరుపుకోవడం శోభానిస్తోంది.ఇందులో పాల్గొనడం తమ అదృష్టమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. అమ్మవారి కృపతో అందరూ సుఖ సంతో షాలతో ఉండాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరుకు న్నారు. అనంతరం జెడ్పి చైర్‌పర్సన్ వసంతసురేష్ మాట్లా డుతూ ఉమ్మడి రాష్ట్రంలో మన పండుగలకు అంత ప్రాధా న్యత ఉండేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనం తరం ప్రభుత్వ సహకారంతో ప్రతి పండుగ వేడుకలా జరుగు తోందన్నారు. పోచమ్మ తల్లి దయతో అందరూ సుఖ సంతో షాలతో ఉండాలని దావ వసంత కోరు కున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్,వాణి నగర్ పద్మశాలి సేవా సమితి సభ్యులు కొక్కుల ప్రభాకర్,గుర్రం రాము,చెన్న చంద్రయ్య,చెన్న రఘు,వాసం రఘు, జుంజురు శ్రీహరి,చెన్నూరి సత్య నారాయణ, కటుకం రవీంధర్ సేవా సమితి సభ్యులు, బోనమెత్తిన మహిళలు,పిల్లలు పాల్గొన్నారు.

# గడప గడపకు బిజెపి అధికారం దిశగా బిజెపి

**బిజెపి మా నినాదం**

**డబుల్ ఇంజన్ సర్కారే మా ధ్యేయం**

**బిజెపి పాలనలోనే అభివృద్ధి సాధ్యం**

**మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో పన్నాల తిరుపతిరెడ్డి**

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలో 247,248 బూత్ మహాజన్ సంపార్క్ అభి యాన్ కార్యక్రమ నిర్వహించడం జరిగింది.దేశం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతూ నరేంద్రమోడీ 9 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా ఇంటింటికి వెళ్లి బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పనులను ప్రజలకు వివరిస్తూ ప్రజలయొక్క అభిప్రా యాలను సేకరిస్తూ ముందుకు సాగు తున్నారు. ప్రజలు కూడా మోడీ ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరు కుంటు న్నారు. ఇలాంటి మార్పు రావాలన్నదే బిజెపి యొక్క లక్ష్యమని,వచ్చే ఎన్నికల్లో బిజెపి తప్పకుండా అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్ర మంలో జగిత్యాల జిల్లా ఇంచార్జీ శేఖర్,జగిత్యాల అర్బన్ మండల ఇంచార్జీ జున్ను రాజేంధర్,జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు గడ్డం రాంరెడ్డి,రూరల్ మండలం అధ్యక్షులు



నలువాల తిరుపతి,జగిత్యాల అర్బన్ యువ మోర్చా అధ్యక్షులు బొల్లం అజయ్‌కుమార్,అర్బన్ మండల ఉపాధ్యాక్షులు తెనుగు సాయికృష్ణ,ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆలుగొండ దాసరి ప్రసాద్, దన పూనేని నితిన్, వినయ్, పంబాల రాజ నర్సయ్య, ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులకు వరం-రివర్స్ మార్టిగేజ్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

సీనియర్ సిటిజన్స్‌కు పోషణ,ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేతాజీ కాలేజి సమావేశ మందిరంలో రివర్స్ మార్టిగేజ్ అనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విష యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ రక్షణ,సంక్షేమ చట్టం 2007 నియామావళి 2011 మేరకు తల్లిదం డ్రులను పట్టించుకోకుండా,వారిని సంర క్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి అయిన ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తిని,



బ్యాంకులో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయో జనాలు పొందేలా చేస్తారన్నారు.ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని,ఆ వారసులు అప్పు చెల్లించ డానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు,వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అందజేస్తారని తెలిపారు.ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయంగా పరిగణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించా ల్సిన అవసరం సంబందించిన సీనియర్ సిటిజన్స్‌కు లేదని అశోక్‌కుమార్ వివరించారు.ఈ సమా వేశంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్, జగిత్యాల పట్టణ కార్యదర్శి మానాల కిషన్, జిల్లా కోశాధికారి వి.ప్రకాష్,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.అశోక్ రావు, సత్య నారాయణ,మహిళా కార్యదర్శి జి.రాజ్‌గోపాల్‌చారి, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేది రాజ్ మోహన్, నల్లా లక్ష్మి నారాయణ,సైఫోద్దిన్ మెట్‌పల్లి అధ్య క్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సొడాల కమలాకర్, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు కె.గంగాధర్,దేవేంధర్‌రావు,ఎక్బాల్ సయ్యద్ హుస్సేన్,కొండాపూర్ యాకూబ్, పాల్గొన్నారు.

## సారంగాపూర్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల శక్తి కేంద్రం పరిధిలో పోచంపేట,కోనాపూర్,పెంబట్ల గ్రామంలో మండల బిజెపి అద్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్,శక్తి కేంద్రం ఇంచార్జీ బద్దెల గంగరాజం ఆధ్వర్యంలో పిఎం నరేంద్రమోడీ 9 ఏండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులు డా.శైలేంధర్‌రెడ్డి,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డా.భోగ శ్రావణి,మండల విస్తారక్ జక్కుల నిఖిల్,జిల్లా యువమోర్చా అధ్యక్షుడు రేంటం జగదీష్,స్థానిక బూత్ అధ్యక్షులు తోపారపు రాజేష్,నిమ్మల ఉదయ్,బొడ్డుపల్లి శేఖర్,తెలు నరేష్,మండల ఉపాధ్యాక్షులు దోసారపు సువర్ణ,ముద్దం శ్రీనివాస్,మండల బిజెపి కోశాధికారి బొమ్మకంటి ప్రమోద్,మండల దళిత మోర్చా అధ్యక్షులు మోదిగం మల్లేషం,జిల్లా మహిళ మోర్చా కార్యవర్గ సభ్యులు పోతుగంటి మమత,మండల సోషల్ మీడియా కన్వీనర్ హరీష్‌చారి, మండల మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు గంగాధరిజ్యోతి, రామగిరి మల్లీశ్వరి,స్థానిక యువకులు,మహిళలు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# యువనాయకుడు నిశాంత్ కార్తీకేయ బిజెపిని వీడడం భాదాకరం

**-బిజెపి మల్లాపూర్ పట్టణాధ్యక్షుడు లవంగ శికుమార్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ బిజెపి పార్టీ యువ నాయకుడు, అనతి కాలంలోనే ప్రజల మన్నల్ని పొందిన వ్యక్తి పూదరి నిశాంత్ కార్తీకేయ బిజెపి పార్టీని వీడుతున్నట్లు ప్రకటించడం చాలా బాధాకరమని బిజెపి మల్లాపూర్ పట్టణాధ్యక్షుడు లవంగ శికుమార్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిశాంత్ కార్తీకేయ బిజెపిని వీడుతున్నట్లు తీసుకున్న



నిర్ణయంను ఖచ్చితంగా బిజెపి ఆదిష్టానం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, నిజామాబాద్ ఎంపి అర్విండ్ ధర్మపురిలు దృష్టి సారించి నిశాంత్ కార్తీకేయతో చర్చలు జరిపి తిరిగి పార్టీలోకి ఆహ్వానించి కోరుట్ల నియోజక వర్గంలో బిజెపి బలోపే తానికి కృషి చేయాలని కోరారు. అలాగే నిశాంత్ కార్తీకేయ పునరాలోచించి తిరిగి బిజెపిలోకి రావాలని సవినయంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీధర్ యాదవ్, వెల్మల రాజ శేఖర్, బండి స్వామి, ఆంజనే యులు, ఇల్లెందుల మనోజ్ కుమార్, సురేష్, ముస్కెరి రాకేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సంపదను సమాజాభివృద్ధికి వినియోగించాలి

**-వోపా రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

విద్యతో సంపాదించిన జ్ఞాన సంపదను సమాజ బివృద్దికి వినియోగించాలని విశ్వ బ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసో సియేషన్ (వోపా)రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి సూచించారు. మానకొండూర్ నియోజక వర్గం వోపా ఆధ్వర్యంలో ఆదివారం మండల ంలోని ఎల్ఎండిలోని తాపాల నృసింహస్వామి వారి ఆలయంలో పదో తరగతిలో అత్యదిక మార్కులు అత్యదిక మార్కులు పొందిన వారికి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రోణాచారి మాట్లాడుతూ నిరుపేద విశ్వ బ్రాహ్మణుల కోసమే వోపా ను ఏర్పాటు చేమడం జరిగిందని తెలిపారు. వివిధ రకాల కార్యక్రమాలను చేస్తూ జిల్లాలోని నిరుపేద విశ్వ బ్రాహ్మణులకు నిస్వార్ధ సేవలు చేస్తున్నవారికి జాతి రుణపడి ఉంటుందని అన్నారు. విద్యతో వినయం, వినయంతో సమాజంలో గౌరవం అబిస్తుందని తెలిపారు. గ్రామాల్లో విశ్వ బ్రహ్మ ణులు అందరూ సంఘ టితంగా ఉంటూ సంస్కృతి, సాంప్ర దా యాలను కాపాడేలా కృషి చేయాలని కోరారు. ముత్తోజు అవినాష్, వెల్ది అక్షయ, పెద్దపల్లి నక్షత్ర లకు మెదటి, ప్రథమ, ద్వితీయ ,తృతీయ, పురస్కా రాలను అందిం చారు. ఈ కార్యక్రమంలో వోపా జిల్లా అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్, ముగ్దంపూర్ కాలనీ అధ్యక్షులు గద్దె సత్య నారాయణ చారి, వోపా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య, మానకొండూర్ నియోజక వర్గ



అధ్యక్షులు చిలుముల వెంక టేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వ రాచారి, సలహాదారులు చిలుముల బాల నాగాచారి, ప్రధాన కార్యదర్శి కొండపర్తి మురళి, ఉపాధ్యక్షులు పెద్దప్యాట రాజు, జిల్లావోపా సభ్యులు శ్రీరామోజు సత్యనారాయణ, అనో దరాచారి, కనపర్తి సుధాకర్,రావుల సత్య నారాయణ, వంగళ చక్రపాణి,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన గల్ఫ్ అధ్యక్షుడు ఆశోక్‌ను పరామర్శించిన గల్ఫ్ జెఏసి చైర్మెన్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



దుబాయ్‌లో గాయపడి స్వదేశానికి వచ్చిన మండలంలోని వివిరావుపేట్‌కు చెందిన గల్ఫ్ అధ్యక్షుడు ఆశోక్‌ని గల్ఫ్ జెఏసి చైర్మెన్ గుగ్గిళ్ళ రవిగౌడ్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన గల్ఫ్ కార్మికుల పోరాటం పట్ల , గల్ఫ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంలు అవలంబిస్తున్న తీరు గురించి, భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి రాజశేఖర్, ఆరెల్లి సంజీవ్, శ్రీకాంత్, దశరథం, వంశీ, పెనుకుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ పట్నాల వేడుకల్లో పాల్గొన్న కవ్వంపల్లి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మా పూర్ మండలంలోని అలుగునూర్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ పట్నాల వేడుకల్లో ఇన్‌చార్జీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొ న్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కు లు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల కుల దైవమైన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్దికి తన వంతు సహాయంగా రూ.5వేలు ఆర్థిక సాయం ముదిరాజ్ సంఘం నాయకులు సిల్ల రాములు, సభ్యులు, మనోహర్, ,రాజమల్లు,సిల్ల కుమార్,తునికి స్వామీ,యూత్ సభ్యులు సిల్ల గంగాధర్,వినోద్,జంగపల్లి రమేష్,కాంగ్రేస్ డివజన్ ప్రెసిడెంట్ రమేష్ నాయకులు గోపు మల్లారెడ్డి,గూడ కనకయ్య,కంది శ్యామ్ సురేందర్ రెడ్డి, ముంజ శ్రీకాంత్,కొమ్మ శ్రీనివాస్,సింగం శ్రీనివాస్,బుర్ర లక్ష్మణ్, ముంజ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ని సన్మానించిన ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ప్రభుత్వ ఆసు పత్రిలో డయాలసిస్, డైగ్నోస్టిక్స్ యూని ట్స్ ని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమ క్షంలో డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణని శాలువాతో సన్మానించిన ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు.

# రిటైర్డ్ ఉద్యోగి కర్ర లింగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు ఐలయ్యయాదవ్

ఓదెల,ప్రభాతవార్త :



ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన కర్ర లింగారెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్యయాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హాస్టల్లో వార్డెన్‌గా పనిచేశారని పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,సాగర్,ఎర్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన బొంగోని మొగులయ్య

ఓదెల,ప్రభాతవార్త :

ఓదెల మండల కేంద్రానికి చెందిన బొంగోని మొగిలయ్య మరణించగా,సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో,వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ కిరణ్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంక్‌కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్ర దాత కుమారుడు, కోడలు, కుమార్,శిరీష, కూతురు,అల్లుడు రజిత,తిరుపతి కుటుంబ సభ్యులకు,సహకరించిన శ్రీమంతుల శ్రీనివాస్ లకు డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, సారంగం, కె.వెంకటేశ్వర్లు,డాక్టర్ వేణు ధన్యవాదాలు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,కె.యస్ వాసు,పృథ్వి,లయన్ రాజేందర్,త్రివేది అభినందనలు ధన్యవాదాలు తెలువడం జరిగింది.

# ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఓదెలు,ప్రభాతవార్త :

ఓదెలు మండలం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు శివసత్తుల పూనకాలతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడంతో ఓదెల మల్లన్నను కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దర్శించుకోవడానికి ఇతర జిల్లా నుండి కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి



స్వామివారికి పట్నాలు బోనాలు పుట్టి వెంట్రుకలు అభిషేకాలు అర్చనలు కోడను కట్టుట మొదలగు మొక్కు బడులను స్వామి వారికి సమ ర్పించు కున్నారు. భక్తులకు ఎలాంటి అసౌ కర్యాలు కలకుండా ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ ధర్మకర్తలు ఆలయ ఈవో బి.సదయ్య,ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేసినారు.

# ఉపాధ్యాయులు ఐదుగురు...విద్యార్థులు నిల్...

**- కిష్టంపేట జిల్లా పరిషత్ పాఠశాల దుస్థితి**

**చందుర్తి, ప్రభాతవార్త :**





ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక్క అడ్మిషన్ కూడా రాకపోవడం శోచనీయం. గత సంవత్సరం ఇదే పాఠశాలలో 14 మంది విద్యార్థులు నమోదు కావడం జరిగింది. ఈ సంవత్సరం ఆ విద్యార్థులు కూడా ఈ పాఠశాలకు రాకుండా ఇతర పాఠశాలకు వెళ్లారు. దీంతో ఈ పాఠశాలకు కేటాయించిన ఐదుగురు ఉపాధ్యాయులు ఖాళీగానే ఉన్నారు. విలేకరుల బృందం పాఠశాలను సందర్శించగా ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ చూస్తూ కాలక్షేపం చేయడం కనిపించింది. ఐదుగురు ఉపాధ్యాయులు విధుల్లో ఉన్నప్పటికీ ఒక విద్యార్థి కూడా నమోదు కాకపోవడం విశేషం. విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలను గ్రామస్తులు ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్నారు.




ఉపాధ్యాయులకు వేలాది రూపాయలు వేతనం ఇవ్వగా అందుకు తగ్గట్టుగా పనిచేయకపోవడం ఎంత వరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు. గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండడంతో ఉపాధ్యాయులను వారంలో మూడు రోజుల పాటు ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపారు. ఈ సంవత్సరం ఈ ఉపాధ్యాయులను ఏ పాఠశాలకు కేటాయించకపోవడంతో ఇక్కడే ఉండిపోయారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి స్పందించి విద్యార్థులు లేని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలకు బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా సనుగుల గ్రామంలో జలపతి తాండాలో ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు నమోదు కాగా ఒక విద్యార్థి మాత్రమే పాఠశాలకు వస్తున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్ శుక్రవారం లీవ్‌లో ఉండగా శ్రీలత అనే ఉపాధ్యాయురాలు విధుల్లో ఉన్నారు. అలాగే దేవుని తండా ప్రాథమిక పాఠశాలలో 17 మంది విద్యార్థులు నమోదు కాగా శుక్రవారం ఏడుగురు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ప్రధానోపాధ్యాయులు రమేష్ సెలవులో ఉండగా మరో ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చారు. మారుమూల పాఠశాలలో ఉపాధ్యాయులు వంతుల వారీగా విధులు నిర్వహిస్తున్నట్లు ఇక్కడి ప్రజలు తెలిపారు. ఇది ఏమైనా మారుమూల ప్రాంతంలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోవడంతో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం అవుతుంది. ఈ విషయమైనా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డిని వివరణ కోరగా ప్రస్తుతం బడిబాట కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ఉపాధ్యాయులను ఉంచి మిగతా వారిని ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల పనితీరు, సమయపాలనపై దృష్టిసారిస్తామన్నారు.

## జ్ఞాన సంపదను సమాజాభివృద్ధికి వినియోగించాలి

**-వోపా రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**



విద్యతో సంపాదించిన జ్ఞాన సంపదను సమాజాబివృద్ధికి వినియోగించాలని విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (వోపా)రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి సూచించారు. మానకొండూర్ నియోజకవర్గం వోపా ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఎల్ఎండిలోని తాపాల నృసింహస్వామి వారి ఆలయంలో పదో తరగతిలో అత్యదిక మార్కులు అత్యదిక మార్కులు పొందిన వారికి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహంచారు.ఈ సందర్భంగా ద్రోణాచారి మాట్లాడుతూ నిరుపేద విశ్వ బ్రహ్మణుల కోసమే వోపా ను ఏర్పాటు చేమడం జరిగిందని తెలిపారు.వివిధ రకాల కార్యక్రమాలను చేస్తూ జిల్లాలోని నిరుపేద విశ్వ బ్రహ్మణులకు నిస్వార్ద సేవలు చేస్తున్నవారికి జాతి రుణపడి ఉంటుందని అన్నారు.విద్యతో వినయం,వినయంతో సమాజంలో గౌరవం అబిస్తుందని తెలిపారు.గ్రామాల్లో విశ్వ బ్రహ్మణులు అందరూ సంఘటితంగా ఉంటూ సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడేలా కృషి చేయాలని కోరారు.ముత్తోజు అవినాష్,వెల్ది అక్షయ,పెద్దపల్లి నక్షత్ర లకు మెదటి,ప్రథమ,ద్వితీయ,తృతీయ,పురస్కారాలను అందించారు.ఈ కార్యక్రమంలో వోపా జిల్లా అద్యక్షులు కట్ట విష్ణువర్ధన్,ముగ్దంపూర్ కాలనీ అద్యక్షులు గద్దె సత్యనారాయణచారి, వోపా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య,మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు సుగుర్తిజగదీశ్వరాచారి,సలహాదారులు చిలుముల బాలనాగాచారి,ప్రధాన కార్యదర్శి కొండపర్తి మురళి,ఉపాద్యక్షులు పెద్దప్యాట రాజు,జిల్లావోపా సభ్యులు శ్రీరామోజు సత్యనారాయణ, అనొదరాచారి,కనపర్తి సుధాకర్,రావుల సత్యనారాయణ, వంగళ చక్రపాణి,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఆదివారం గ్రామస్తులందరూ ఐక్యంగా పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. గ్రామంలో గతంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరగగా ఇందులో భాగంగా పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు నియమ నిష్ఠలతో ఉపవాసం ఉండి ఇంటికో బోనాన్ని డప్పు చప్పుళ్లతో, బైండ్ల పూజారుల విన్యాసాలు, శివసత్తుల ఆటపాటలతో పోచమ్మ తల్లికి నైవేద్యంగా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి దప్పుల లక్ష్మి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్ ఉపసర్పంచ్ ముకుందరావు, నాయకులు ఇందూరి రాములు, ఆకుల ఎల్లయ్య, తర్రె లక్ష్మణ్, పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందని సుబ్బు తండ్రి రాములుకు ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. రుద్రవరం గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం ఉరగొండ వెంకటేశ్, పొవారి ప్రశాంత్, ఎరగొక్కుల వెంకవ్వ స్వర్గస్థులయ్యారు. దీంతో వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పరామర్శించి 25 కిలోల చొప్పున 75 కిలోల బియ్యం వితరణ చేశారు. సర్పంచ్ ఊరడి రాంరెడ్డి తదరపున 25 కిలోల చొప్పున 75 కిలోలు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, వార్డు సభ్యులు తునికి కనకరాజు, అగ్రహారం టెంపుల్ డైరెక్టర్ పార్వతి భూమేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ వంకాయల రాజశేఖర్, తాడెం లచ్చయ్య, ఉరగొండ వేణు, ఊరడి రవి, తాడెం శ్రీనివాస్, ఎరుకలి మల్లారెడ్డి, ఉరగొండ ప్రభాకర్,పాల్గొన్నారు.




## ఘనంగా పోచమ్మ బోనాలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



పట్టణంలోని 3వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్వర్యంలో పోచమ్మ బోనాలను నిర్వహించారు.మహిళలు పోచమ్మ తల్లికి బోనాల నిర్వహించారు.వార్డులోని ప్రజలందరు అంగరంగ వైభవంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరు సుఖ సంతోషలతో ఉండాలని కోరినట్లు తెలిపారు.వర్షాలు సకాలంలో పడాలని అన్నారు. మన సంస్కృతి,సంప్రదాయలను కాపాడుతూ అషాడమాసంలో నిర్వహించే బోనాల పండుగ విశిష్టత భావితరాలకు తెలిసేలా వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే బోనాల పండుగ ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రాంమోహన్, గీతనగర్ అభివృద్ధి కమిటి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎనికైన నాయకులను సన్మానించిన తీగల శేఖర్ గౌడ్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల ఇంచార్జి 2 సారి ఎన్నికైన అవునూరి దయాకర్ రావుని పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్ శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా తీగల శేఖర్ మాట్లాడుతూ పార్టిని బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడేపు లక్ష్మినారయణ, భాస్కర్, సత్యనారయణ, సత్యం, అయిబ్‌కాన్ జ్ఞానేశ్వర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, స్నేహారెడ్డి, కోమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పట్నాల వేడుకల్లో పాల్గోన్న కవ్వంపల్లి

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ పట్నాల వేడుకల్లో ఇన్‌చార్జీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గోన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల కుల దైవమైన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.5వేలు ఆర్థిక సాయం ముదిరాజ్ సంఘం నాయకులు సిల్ల రాములు,సభ్యులు,మనోహర్,,రాజమల్లు,సిల్ల కుమార్,తునికి స్వామీ,యూత్ సభ్యులు సిల్ల గంగాధర్,వినోద్,జంగపల్లి రమేష్,కాంగ్రేస్ డివజన్ ప్రెసిడెంట్ రమేష్ నాయకులు గోపు మల్లారెడ్డి,గూడ కనకయ్య,కంది శ్యామ్ సురేందర్ రెడ్డి,ముంజ శ్రీకాంత్,కొమ్మ శ్రీనివాస్,సింగం శ్రీనివాస్,బుర్ర లక్ష్మణ్,ముంజ లక్ష్మణ్ తదితరులు పాల్గోన్నారు.

# ఈటల రాజేందర్ ఇక్కడ... వై క్యాటగిరి భద్రత ఎక్కడ..?

**- దర్గాను సందర్శించుకున్న ఈటల.. స్థానిక పోలీసుల భద్రత కరువు**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** మాజీ మంత్రి, హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను హతమార్చేందుకు 20కోట్ల రూపాయలు చెల్లించి సుఫారీ గ్యాంగ్‌ను ఏర్పాటు చేసినట్లు నాలుగు రోజుల క్రితం హైద్రాబాద్‌లో ఈటల రాజేందర్ సతీమణి జమునారెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించిన సంఘటన రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్ హజ్రత్ సయ్యద్ ఇంకూషావలి దర్గాను ఈటల రాజేందర్ తన అనుచరులతో సందర్శించి, ఇంకూషావలికు సందల్, ఛాదర్‌ను సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ దర్గాలో పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు హిందువులు, ముస్లింలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఈటలకు ప్రాణహాని ఉందన్న విషయం తెలుసుకున్న కేంద్రప్రభుత్వం తక్షణమే ఈటలకు వై క్యాటగిరి భద్రత కల్పిస్తున్నట్లు ఆధేశాలు జారీ చేయగా, ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఈటల రాజేందర్‌పై పొంచి ఉన్న ముప్పుపై తక్షణమే విచారణ జరిపి తగిన భద్రత కల్పించాలని తెలంగాణ డిజిపి అంజనీకుమార్‌ను ఆధేశించడంతో ఆ తెల్లవారే పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు శామిర్‌పేటలోని ఈటల ఇంటిని సందర్శించి ఈటల రాజేందర్‌కు పొంచి ఉన్న ప్రమాదంపై పలు కోణాల నుండి వివరాలు సేకరించుకున్నారు. ఆదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటలకు ఎమైనా ప్రమాదం పొంచి ఉన్న అంశంపై పోలీసులు విచారణలు చేసినట్లు తెలిసింది. ఆ వెంటనే ఈటల రాజేందర్‌కు బూలెట్ ప్రూఫ్ వాహనాన్ని, వై క్యాటగిరి సెక్యూరిటీ 16మందిని భద్రత సిబ్బందిని తెలంగాణ ప్రభుత్వం నియమిస్తూ ఆధేశాలు జారీ చేసింది. నాలుగు రోజులు గడిచిన వై క్యాటగిరి కాదుకదా.. పోలీస్ శాఖ నుండి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వెంట ఉండే ఇద్దరు గన్‌మెన్లు తప్ప ఒక్క హోంగార్డు కూడా ఆదనంగా లేదు. బిజిగిరిషరీఫ్ దర్గాలో ఈటల రాజేందర్ ఉండగా, వై క్యాటగిరి సెక్యూరిటీ ఎక్కడుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 20కోట్ల రూపాయలు సొమ్ము కేటాయించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే ప్రగతిభవన్ నుండి ఈటల రాజేందర్‌ను అంతమొందించడానికి కుట్రలు జరుగుతున్నాయని ఈటల రాజేందర్, ఆయన సతీమణి పలుమార్లు ఆరోపణలు చేసారు. సొంత నియోజకవర్గం హుజురాబాద్‌లో ఈటల రాజేందర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిల మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమన్నట్లుగా ఇక్కడ పరిస్థితులు పొంచి ఉన్నాయి. పలు రాష్ట్రాల ప్రజలు దర్గాలో మొక్కులు చెల్లించడానికి వస్తారు. వై క్యాటగిరి భద్రత కల్పిస్తామన్న పోలీస్ శాఖ ఉన్నతాధికారులు కనీసం లోకల్ పోలీస్ స్టేషన్ నుండైనా నలుగురు కానిస్టేబుల్‌లను కాదుకదా.. ఇద్దరు హోంగార్డులను కూడా పంపించలేకపోవడంపై ఈటల రాజేందర్ అనుచరులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈటల రాజేందర్ వాహానానికి ముందు సైకిల్ మోటర్‌పై ఫ్రంట్‌పైలేట్‌గా ఇద్దరు, ఆయన కారు వెనుకభాగంలో మరో రెండు సైకిల్ మోటార్లు రక్షణగా వెళ్లాయెతప్ప ఈటలకు జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం ఎలాంటి భద్రత కల్పించకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. ఈటల రాజేందర్‌కు నిజంగానే రాష్ట్రంలో ఆయనను అడ్డుతొలగించుకుంటే బలహీనులు బలపడతారనుకుంటే పొరపాటే... 22 సంవత్సరాలుగా ప్రజలతో సత్స సంబంధాలు కలిగిన వ్యక్తి ఏడుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యడంటే ఈటల రాజేందర్‌కు ఉన్న బలం ఎంతదో అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ అంచనా వేయాలి. కేంద్ర ప్రభుత్వం స్పందించగానే లేదు.. అదే వై క్యాటగిరి భద్రత మేము కల్పిస్తామంటూ ముందుకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు కల్పిస్తుంది..? ఎన్నడు కల్పిస్తుంది..? అంటూ నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈటల రాజేందర్‌కు పొరపాటున కాలికి గాయం తాకి రక్తం కారితే ఆ రాయి పాతింది కూడా అధికార ప్రభుత ్వం అన్న విషయం ప్రభుత్వం గుర్తుంచుకోవాలని ఈటల రాజేందర్ అనుచరులు తెగేసి చెబుతున్నారు. ఈటల రాజేందర్‌కు ఏం జరిగిన పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే భరించవల్సి ఉంటుందని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు.

**ఈటలకు స్వాగతం పలికిన దర్గా కమిటీ అధక్షుడు..:** బిజిగిరిషరీఫ్‌లోని హజ్రత్ సయ్యద్ ఇంకూషావళి దర్గా ఉర్సు ఉత్స వాలలో భాగంగా దర్గా కమిటీ ఆహ్వానం మేరకు బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దర్గాను సందర్శించి సమాధులకు ఛాదర్‌లు సమర్పించి మొక్కులు చెలి ్లంచుకున్నారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ ఈటల రాజేందర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ కరీం, దర్గా నిర్వాహణ కమిటీ అధ్యక్షులు మహ్మద్ తౌఫిక్, కార్యదర్శి జమల్ అష్రఫ్, కోశాధికారి మహముద్‌లతో పాటు నయిమోద్దిన్, లతీఫ్, హుస్సేన్, అజయ్, తాజ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**నా భద్రత నా ప్రజలే చూసుకుంటారు... ఎమ్మెల్యే ఈటల:** హుజురాబాద్ నియోజకవర్గంలో అడుగుపెడితే గత 22 సంవత్సరాలుగా నాకు ఓట్లు వేసి నన్ను నేతను చేసిన వాళ్లే, వాళ్ల కాళ్లల్లో , వాళ్ల ఏళ్లల్లో, వారి వాకిట్లో, వారి గడపల్లో ఇంత కాలం మెదిలిన బిడ్డను కాబట్టి నా ప్రజలే నన్ను కాపాడుకుంటారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ప్రగతిభవన్‌లో ఆరచాకాలు చేస్తున్న వారిపై అక్కడ స్విచ్ ఆఫ్ చేస్తే ఇక్కడ ఆరచకాలు ఆగిపోతాయని కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడుతూ అధికార పార్టీని ఓడించారని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే వారి ఆగ్రహనికి గురికావల్సి వస్తుందని ఈటల రాజేందర్ అన్నారు. ఈటల రాజేందర్‌ను ఓడించాలని ప్రజలను ఇబ్బందులకు గురిచేసుడు ఆపేయాలని ఈటల రాజేందర్ హెచ్చరించారు. నన్ను ఇంత కాలంగా కాపాడుకున్నది నా నియోజకవర్గ ప్రజలే.. నాకు ఉన్న బలం, బలగం, భద్రత నా ప్రజలే అని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు.

## దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పాలన

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సిఎం కెసిఆర్ సంక్షేమ పాలన అందిస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో మ్యాకల శ్రీకాంత్, మాజీ వార్డు మెంబర్ గొర్రె కరుణాకర్, గొర్ల దేవేందర్, గంప రాజు, చేగొండ అజయ్, శనిగరపు రామ్మూర్తి, బోడకుంట మనోజ్, లశెట్టి వరుణ్, పెర్క నర్స య్య, మ్యాకల సదానందం, సిరాల వెంకటేష్‌లు ఉన్నారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పార్టీలో చేరిన వరికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో ఎంపిపి నూనేటి సపత్, జడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, సర్పంచ్ దొమ్మేటి శ్రీనివాస్, ఎంపిటిసి రమాదేవి రాజమల్లు, గ్రామ శాఖ అధ్యక్షులు అందె చంద్రయ్య, తిప్పరి శ్రావణ్, మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచ్‌లు కాసం శ్రీనివాస్ రెడ్డి, మంద రమా వెంకన్న, మాజీ సర్పంచ్ జక్కె రవి, సిరిపురం శ్రీనివాస్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఈ నెల 5న స్పోర్ట్స్ స్కూల్స్‌కు ఎంపిక పోటీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన రామగుండం మండల స్థాయి ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌ను ఈ నెల 5వ తేదీ బుధవారం ఎన్టీపీసీ టిటిఎస్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి, మండల ఎస్‌జిఎఫ్ చైర్మన్ పల్లెపాటి సంపత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల పోటీలను విద్యార్థులకు నిర్వహించి, మండల స్థాయిలో ఎంపికైన వారిని జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారికి స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు మండల ఎస్‌జిఎఫ్ సెక్రటరీ పిడి శ్రీనివాస్‌ను 9440394743 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో స్పోర్ట్స్ స్కూల్స్ ఉన్నాయని, మండలం నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులుఎంపిక పోటీల్లో పాల్గొని, స్పోర్ట్స్ స్కూల్స్‌లో సీట్లు సాధించాలని ఎంఇఓ ఆకాంక్షించారు.

## కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాటాలు నిర్వహించాలి

**- ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కార్మిక హక్కుల పరిరక్షణకై, లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాటాలు నిర్వహించాలని ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా గోదావరిఖణి ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ, కార్మికులను కట్టుబానిసలుగా చేస్తుందని అన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణకై, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్ల పర్మినెంట్, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడుల రద్దుకై కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.క్రిష్ణ, కార్యదర్శి ఎ.వెంకన్న, జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, జిల్లా నాయకులు ఎం.దుర్గయ్య, బి.బుచ్చమ్మ, టి.రాంకీ, కె.లింగమూర్తి, బి.బుచ్చయ్య, ఎస్.మనోజ్, బి.రమేష్ తదితరులున్నారు.





# ప్రజల సమస్యలు తీర్చుతాం : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**- తహశీల్దార్ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ**

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణ శివారులో తహశీల్దార్ కార్యాలయం ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్యలు తీర్చడానికి పట్టణ నడిబొడ్డున తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కల్లూర్‌రోడ్‌లో రూ. 50లక్షలతో నిర్మించే నూతన తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 50లక్షల నిధులతో ఈ ఎన్నికల లోపు తహశీల్దార్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రజలకు ప్రయాణ భారం కలుగకుండా కల్లూర్‌రోడ్‌లోనే కార్యాలయం ఏర్పాటు కానుందన్నారు. ఒకే చోట మున్సిపల్, రిజిస్ట్రేషన్, విద్యుత్ కార్యాలయాలతో పాటూ తహశీల్దార్ కార్యాలయం ఉండడంతో అన్ని పనులు ఒకే కాలంలో పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి కార్యాలయాన్ని ప్రజలకు అందించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం పట్టణంలోని 4వ వార్డుకు చెందిన జి.సుమలతకు సీయం రిలీఫ్ ఫండ్ కింద రూ. 20వేల చెక్కు మంజూరీ కాగా కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు ఎంబేరి సత్యనారాయణ, జిందం లక్ష్మీనారాయణ, నాయకులు రుద్ర శ్రీనివాస్, ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, ఫహీంలతో పాటూ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





# ఐసెట్-2023 ఫలితాలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల విజయకేతనం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** జూన్ 29న కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ఐసెట్ 2023 ఫలితాలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. జి.జాహ్నవి 108, బి.మేఘన 137, బి.గ్రీష్మ 161, సిహెచ్.హర్షిత 228, అర్పియా జబీన్ 949, ఎన్.విద్య 995, సమీరా మేహరీన్ 1761, ఇ.అనూష 1950, శ్రావణి 2094 రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. మరియు 21 మంది విద్యార్థినులు 5000లోపు ర్యాంకులు, 64 మంది విద్యార్థినులు 10వేలలోపు ర్యాంకులు సాధించారు. హెడ్ సెట్ రాష్ట్ర స్థాయిలో మధావరీజీన్ 126వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. డిగ్రీతో పాటు ఐసెట్, మ్యాట్, క్యాట్, బ్యాంకింగ్, ఇతర జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ.. డిగ్రీతో పాటు కళాశాలలో ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం వలన ఈ ర్యాంకులు సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకబృందం అభినందించారు.

# బీజేపీ, బిఆర్ఎస్ 9 ఏళ్ల పాలనలో ధరలు పెరగడం తప్ప తగ్గించలేదు

**- పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మహిళలు రోధిస్తున్నారు**

**- చెర్ల పద్మ పిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు పిలుపు మేరకు ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా చౌక్‌లో టీపీసీసీ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ ఆధ్వర్యంలో బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాల వలన రోజురోజుకు పెరుగుతున్న వంటగ్యాస్, కూరగాయల ధరలను నిరసిస్తూ, తలపై కూరగాయల బుట్ట పెట్టుకుని, మెడలో కూరగాయలల మాలలను ధరించి ఇందిరా చౌక్‌లో తిరుగుతూ ప్రజలకు నిత్యావసరాల ధరల పెరుగుదలను తెలియజేస్తూ వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా చెర్ల పద్మ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్ధ పాలన వల్ల నేడు విపరీతంగా పెరిగిపోయిన నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్ పెరుగుదలతో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వలన రవాణా వ్యవస్థపై పడిన భారంతో కూరగాయల ధరలు పెరిగిపోతున్నాయని, పోరాటి తెచుకున్న తెలంగాణ ఆర్టీసీ చార్జీలు, ప్రైవేటు ఫీజుల సైతం పెరుగుతున్నాయని, పేద, మధ్య తరగతి ప్రజలు కనీసం కూరగాయలతో కూడా రెండు పూటలా భోజనం చేయలేని పరిస్థితి



ఏర్పడిందని అన్నారు. రైతుల పండించిన పంట నుండి మొదలు లిక్కర్ వరకు అన్ని రంగాలలో దోపిడీ, కుంభకోణాలు జరుగుతున్నాయని, దేశ ప్రజలందరూ గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కోరుకుంటున్నారని అన్నారు. వెంటనే పెరిగిన ధరలను నియంత్రించకపోతే మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలను పడగొట్టి మహిళా చైతన్యం అంటే ఏమిటో చూపిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు షబానా, కవిత, లత, శారద, పద్మ, మహాలక్ష్మి, మనకొండూర్ కవిత, సులోచన జ్యోతి, మంజుల, రేణుక, కవిత, కాంగ్రెస్ నాయకులు శ్రావణ్‌నాయక్, కుర్ర పోచయ్య, షాహెన్షా గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హామీని అమలుపరచండి

**- బిజెపి సీనియర్ నాయకులు, కన్వీనర్ డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి పి.సుగుణాకర్‌రావు**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు, డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి కన్వీనర్ పొల్సాని సుగుణాకర్‌రావు మాట్లాడుతూ.. 2014 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి 9 సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా హామీ నెరవేరలేదని, ఆ హామీని అమలుపరిచే ప్రయత్నం కూడా చేయడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 27 లక్షల కుటుంబాలకు సొంత ఇల్లు లేదని ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయని, ఇల్లు లేని వారందరికీ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ 5 లక్షల 72 వేల ఇళ్లకు మాత్రమే మంజూరు చేసారని, అందులో నిర్మాణం అయినవి వందల సంఖ్యలో మాత్రమేనని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కూడా 24 వేల ఇళ్లలూ మంజూరు చేసి కేవలం 700 మాత్రమే ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు పరచాలని, ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నామని పి.సుగుణాకర్ తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇచ్చిన దాదాపు రెండు లక్షల ఇళ్లలూ నిర్మించకుండా పేదలకు తీవ్ర అన్యాయం చేశారని ఈ



సందర్భంగా ఆయన ఆరోపించారు. కేసీఆర్ తాను ఇచ్చిన హామీకి కట్టుబడి అర్హులైన పేదలందరికీ ఇల్లులు ఇచ్చే వరకు నిరంతర ఉద్యమం చేయనున్నామని అప్పటిదాకా విశ్రమించబోమని పి.సుగుణాకర్ రావు ఈ సందర్భంగా తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని ఇల్లు లేని వారందరూ కూడా ఈ మహా ధర్నాలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన ఓదెలు, లింగంపల్లి శంకర్, తాళ్లపల్లి హరికుమార్ గౌడ్, గంప జగన్, మొలుగురి కిషోర్, బేతి మహేందర్‌రెడ్డి, గడ్డం నాగరాజ్, కామారపు నరహరి, దుర్గం మారుతి, నగునూరి లక్ష్మణ్, మునీర్ ఖాన్, సుజాత రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కూరగాయల తిరుపతి, కనుక చంద్రం, జితేందర్ రెడ్డి, సోన్నాకుల శ్రీనివాస్, మావురావు సంపత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ ఓ వరం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సిఎంఆర్ఎఫ్ పథకం ఓ వరం లాంటిదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో 173 మందికి సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 50,91,600 రూపాయల విలువజేసే చెక్కులను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం అందజేశారు. పేద అనారోగ్య బాధితులకు సిఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసాను కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్‌లు, ఎఎంసి చైర్మన్‌లు, డైరెక్టర్లు, పట్టణాధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సెలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**- కండువా కప్పి స్వాగతం పలికిన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 53, 54 డివిజన్లకు చెందిన దాదాపు రెండు వందల మంది ఉప్పరి అజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల అభీష్టం మేరకే ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తొమ్మిదేళ్ళ బిఆర్ఎస్, బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరినీ కలిసే కార్యక్రమం చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రతి ఇంటికి కరపత్రం ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు. చేరిన వారిలో తమ్మనేని అఖిల్, మేడిపల్లి హరీష్, మేడిపల్లి తరుణ్, ఊట్ల జాన్‌తోపాటు దాదాపు రెండు వందల మంది చేరారు. ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్, చెర్ల పద్మ, ఎండి.తాజ్, శ్రవణ్‌నాయక్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, కుర్ర పోచయ్య, సయ్యద్ అఖిల్, దండి రవీందర్, సయ్యద్ ఖరొద్దీన్, ఎండి.చాంద్, దన్న సింగ్, షేక్ శేహెన్షా, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, అన్నే జ్యోతి, పద్మ, మెతుకు కాంతయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి, తమ్మడి ఎజ్రా, నేహాల్ అహ్మద్, కాంపల్లి కీర్తికుమార్, సిరాజొద్దీన్, నదీమ్, ఎండి.భారీ, హనీఫ్, యోనా, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ సంఘం సర్వసభ్యసమావేశాన్ని విజయవంతం చేయండి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్ పట్టణంలోని వాసరా బంకట్‌హాల్ విశ్వబ్రాహ్మణ / విశ్వకర్మ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశం జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీరామోజు రవీంద్రాచారి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథులుగా రాష్ట్ర నాయకులు గుండోజు లక్ష్మయ్య, వేములవాడ ద్రోణాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ నెల 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం సర్వసభ్య సమావేశాన్ని సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ సితాఫల్‌మాడి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం నాయకులు కలిసికట్టుగా పనిచేసి సంఘం అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం కరీంనగర్ పట్టణ కన్వీనర్లను ఎన్నుకున్నారు. మహిళా కన్వీనర్‌గా గొట్టిముక్కల ఉమారాణి, పట్టణ అధ్యక్షులుగా తిప్పారావు, శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గద్దె సత్యనారాయణ, కందుకూరి దయానంద్, పిల్ల స్వర్ణకార అధ్యక్షులు కద్దార్ల శివప్రసాద్, రావుల శ్రీకాంత్ (పట్టణ అధ్యక్షుడు), జిల్లా కన్వీనర్‌లు జక్కోజు రమేష్, నగునూరి రమేష్, ఉదారపు మారుజీ రాధాకృష్ణ, నాగ సముద్రం శ్రీనివాస్, ముత్తోజు ప్రభాకర్, పురోహిత సంఘం నాయకులు బ్రహ్మచారి, తిరుమలచారి, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు దోమలకొండ శ్రీనివాస్, బ్రహ్మంగారి ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపెల్లి శ్రీనివాస్, కార్పొరేటర్ నాంపెల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ రమణ, సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బస్సుల కోసం ఎంసిపిఐయు నిరసన

**కేసముద్రం, జూలై 2, ప్రభాతవార్త**

కేసముద్రం నుండి గూడూరు, తొర్రూరు పట్టణాలకు ఆర్టీసి బస్సులు నడపాలని అధికారులను కోరినప్పటికీ వారు పట్టించుకోని తీరును నిరసిస్తూ ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రంలో కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యుడు జాటోతు బిచ్చానాయక్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో చెవుల్లో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం నుండి గూడూరు, తొర్రూరు ప్రాంతాలకు బసు ్సలు నడపాలని విజ్ఞప్తులు, ఆందోళనలు చేపట్టినా ఆర్టీసి వారికి చీమ కుట్టినట్టు కూడా లేదని అన్నారు. అతి పెద్ద వ్యవసాయమార్కెట్‌కు కేంద్రంగా ఉన్న కేసముద్రం పట్టణానికి గూడూరు, తొర్రూరు ప్రాంతాల నుండి ప్రజలు నిత్యం వస్తుంటారని, ప్రయాణ సౌకర్యం



లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. బస్సులు నడిచేందుకు అనుకూలంగా ఈ రెండు ప్రాంతాలకు రోడ్లు ఉన్నప్పటికీ పట్టించుకోక ´పోవడం దురదృష్టకరమన్నారు. గూడూరు, తొర్రూరు ప్రాంతాలకు బస్సులు నడిపే వరకు తమ పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు సాయితేజ్, పానుగంటి సందీప్ పాల్గొన్నారు.

## జనగర్జన సభకు తరలిన శ్రేణులు



**వెంకటాపురం(నూగూరు), జూలై 02, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే జనగర్జన సభను విజయవంతం చేసేందుకుగాను స్దానిక కాంగ్రెస్ నాయకులతో పాటు ఇదే సభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణరావులు కాంగ్రెస్‌లో చేరుతుండడంతో ఇక్కడి వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన పొంగులేటి, తెల్లం వెంకట్రావు అభిమానులు స్వంత వాహనాలు ఏర్పాటు చేసుకోని సభకు బయలుదేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టం అభివృద్ధికోసం మానాయకుడు పొంగులేటి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకోవడంతో అయనవెంటే తాము అందరం ఉన్నాం అని మద్దతు తెలయపరచడం, భవిష్యత్‌లో అయన కోసం ఈప్రాంతంలో పనిచేయడంతోపాటు ఖమ్మంలో జరిగే సభను విజవంతం చేయడానికి తాము అందరం వెళ్ళడం జరుగుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో చింతల శ్రీను, పుల్లగోమ్మి జగన్‌మెహన్‌రావు, పిట్టా సాయిబాబ, రాంబాబు, చంటి తదితరులు పాల్గోన్నారు.

## ఖమ్మం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**పాలకుర్తి, జూలై 2 ప్రభాతవార్త :**

ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన సభకు మండలంలోని కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఆదివారం మండలకేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతీ కార్యకర్త సైనికుని వలె పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సభకు తరలిన వారిలో జలగం కుమార్, గిరగాని హేమలత, బక్కపుల్లయ్య, జలగం నాగభూషణం, బొమ్మగాని భాస్కర్, గాదెపాక భాస్కర్, హరీష్, మహేందర్, కడుదూరి ప్రభాకర్, కత్తుల రాజు, చంద్రయ్య, ఎల్లయ్య, బైరు భార్గవ్, ఎల్లయ్య, సోమేశ్వర్, యాకయ్య ఉన్నారు.

## హక్కుపత్రాల పంపిణి హర్షణీయం

**గంగారం, జూలై 2, ప్రభాతవార్త**

పోడురైతులకు హక్కు పత్రాలు పంపిణి చేసి సిఎం కెసిఆర్ తన మాటను నిలబెట్టుకోవడం హర్షణీయమని, పోడురైతులందరు ఆయనకు రుణపడి ఉంటారని బిఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య అన్నారు. హక్కు పత్రాలు ఇవ్వడమే కాకుండా పోడు భూమలును కాపాడుకునేందుకు పోరాటాలు చేసిన రైతులపై ఉన్న కేసులన్నీ ఎత్తివేస్తామని ప్రకటించడం, హక్కు పత్రాలు పంపిణి చేసిన వెంటనే వారికి రైతుబంధు అమలు చేసేందుకు వడివడిగా చర్యలు తీసుకోవడం గొప్ప విశయమన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పార్టీ మండల సీనియర్ నాయకుడు ఈసం సమ్మయ్య, చెనూ ్నరి వెంకన్న, జంగాలపల్లి సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ, కొమట్లగూడెం సరపంచ్ గొగ్గల సుగుణలక్ష్మయ్య, యూత్ కార్యదర్శి దురగ ం సాంబయ్య, సోషల్‌మీడియా ప్రతినిధి జనగం రవి ఉన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి

**గంగారం, జూలై 2, ప్రభాతవార్త**

గంగారం ఎంపిటిసి సభ్యురాలు పూనెం భద్రమ్మ కుమారుడు పూనెం కోటేశ్వర్‌రావు (30) అనారోగ్యంతో భాధ పడుతూ ఆదివారం మృతి చెందాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతున్న కోటేశ్వర్‌రావు వరంగల్ ఎంజిఎంలో చికిత్స పొందుతున్న క్రమంలో ఆదివారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

## ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమావేశం

**చిల్పూర్, జూలై 2 ప్రభాతవార్త :**

మండలంలోని కొండాపూర్ గ్రామ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ నీల రాజు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదరాజ్ జాతి సమగ్రాభివృద్ధికి మనమంతా ఐక్యతతో పనిచేయాలని, మన ఐకమత్యమే మనకు మహాబలం అని తద్వారా వచ్చే ఎన్నికల్లో గానీ ఇతరత్రా గానీ రాజ్యాధికారం సంపాదించవచ్చునని అన్నారు. అనంతరం ప్రమాదవశ్యాత్తు బండమీదినుంచి కిందపడి గాయాలతో ఉన్న ఇట్టబోయిన శ్రీనివాస్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యూత్ కార్యదర్శి గోరంట్ల యాదగిరి, మండల నాయకులు శ్రీనివాస్, యాకరాజ్, కొండాపూర్ ఉపసర్పంచ్ సంపత్, గ్రామ నాయకులు పులికాషీ రాజయ్య, నరేష్, రవి, రాకేష్ పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



**కేసముద్రం, జూలై 2, ప్రభాతవార్త**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎంఎస్‌పి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్యమాదిగ డిమాండ్ చేసారు. కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా అంబేడ్కర్ సెంటర్ వద్ద ఆయన మాట్లాడారు. పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టడమే కాకుండా దానిని పాస్ చేసి వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని, మాదిగల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో బిజెపి మాదిగల కోపాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. బిజెపి నాయకులు మాదిగ గూడాలకు రాకుండా అడ్డుకుంటామన్నారు. ఎన్నికల లోపు వర్గీకరణ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మారీ ్పఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్‌కుమార్, విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు చిలగోల వెంకన్న, మైదం రవి, సంగపు శ్రీను, బాదావత్ గోపి, కటుకూరి ప్రేమ్‌కుమార్, బిర్రు యుగేంధర్ పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ఎంపిక పరీక్షలు

**మంగపేట జూలై02, ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్రంలోని 3క్రీడా పాఠశాలల్లో 4,5తరగతుల్లో ప్రవేశాల కోసం విద్యార్ధులకు నేటి నుండి మంగపేట మండలంలోని కమలాపురం ఉన్నత పాఠశాలను ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విధ్యాశాఖ అధికారి లకావత్ రాజేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈపోటీలు పరీక్షల ఎంపిక 3స్థాయిల్లో నిర్వహించడం జరుగుతుందని ముందుగా మండల స్థాయిలో ఎంపికయిన వారిని జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ఎంపికయిన వారిని రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేస్తారు. ఈపోటీలకు హాజరైన విధ్యార్ధులు తమ వెంట స్టడీ, పుట్టిన తేదీ సర్థిఫికెట్‌లు 10ఫోటోలు 3,4తరగతులకు చెందిన ప్రొగ్రెస్ రిపోర్టులు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం తీసుకు రావాలని ఆయన పేర్కొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ఎంపిక పరీక్షలు

**మంగపేట జూలై02, ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్రంలోని 3క్రీడా పాఠశాలల్లో 4,5తరగతుల్లో ప్రవేశాల కోసం విద్యార్ధులకు నేటి నుండి మంగపేట మండలంలోని కమలాపురం ఉన్నత పాఠశాలను ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విధ్యా శాఖ అధికారి లకావత్ రాజేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈపోటీలు పరీక్షల ఎంపిక 3స్థాయిల్లో నిర్వహించడం జరుగుతుందని ముందుగా మండల స్థాయిలో ఎంపికయిన వారిని జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ఎంపికయిన వారిని రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేస్తారు. ఈపోటీలకు హాజరైన విధ్యార్ధులు తమ వెంట స్టడీ, పుట్టిన తేదీ సర్థిఫికెట్‌లు 10ఫోటోలు 3,4తరగతులకు చెందిన ప్రొగ్రెస్ రిపోర్టులు, ఆధార్ కార్డు, తీసుకు రావాలని ఆయన పేర్కొన్నారు.

## వివాహిత మహిళా అదృశ్యం

**చెన్నారావుపేట, జులై 2, ప్రభాతవార్త**

వివాహిత మహిళా అదృశ్యమైన సంఘటన మండలంలోని పదహారు చింతల్‌తండా గ్రామంలో నెలకొంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన మాలోతు లీల అనే మహిళా గత నెల 29న మేస్త్రీ పనికోసం వరంగల్‌కు వెళ్లిందన్నారు. వెళ్లిన మహిళా తిరిగి ఇంటికి రాలేదన్నారు. తెలిసిన చోట, బందువుల దగ్గర వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదన్నారు. కాగా మహిళ భర్త కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

**చెన్నారావుపేట, జులై 2, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలో శనివారం సాయంత్రం నెలకొంది. కందిగడ్డతండాకు చెందిన గుగులోతు ప్రభాకర్, జీడిగడ్డతండాకు చెందిన తన బావ అయిన భూక్య ప్రసాద్‌తో కలిసి ద్విచక్ర వాహనం మీదుగా నెక్కొండకు వెళుతున్నారన్నారు.

# తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషిచేయండి

- దామెర సత్యం

వేములవాడ, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కృషిచేయాలని దామెర సత్యం పిలుపునిచ్చారు. వేములవాడలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రాంబాబు అధ్యక్షతన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిదని, ఈ నియోజకవర్గంలో పార్టీ పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామ మండల, పట్టణ కమిటీలను వెంటనే నియమించుకుని పార్టీ కార్యక్రమాలను విస్తృతపరచాలన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. దక్షిణ కాశీగా పేరొందిన ఈ శైవ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలన్నారు. వేములవాడ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయ అభివృద్ధికి 500 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారే తప్ప కేటాయింపులు జరగలేదన్నారు. ఇప్పటికైనా నిధులు కేటాయించి వెంటనే ప్రతిపాదనలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. అభివృద్ధి పనులు వేగిరం కాకుంటే పక్షం రోజుల్లో టీడీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేపడతామన్నారు. ఈ సమావేశంలో చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి జంగం అంజయ్య, ఎస్సీ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు బోలుమల్ల సదానందం, పార్టీ రాష్ట్ర నాయకులు ముంజ ఉమేందర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, పార్టీ నాయకులు వలీ మహమ్మద్, గిన్నె రవీందర్, ఎం.అంజయ్య, రామస్వామిగౌడ్, వెంకయ్య, రాములు, ప్రశాంత్ శ్రీనివాస్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఈ సమావేశంలో వేములవాడ పట్టణ అధ్యక్షునిగా ముప్పిడి శ్రీధర్, వేములవాడ మండల అధ్యక్షునిగా చింతలకోటి రామస్వామిగౌడ్, కోనరావుపేట మండల పార్టీ అధ్యక్షుడిగా ఎం.అంజయ్యలకు నియామక పత్రాలు అందించారు. సమావేశం అనంతరం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తొలిసారి వేములవాడకు విచ్చేసిన దామెర సత్యంకు పార్టీ నాయకులు శాలువా కప్పి సత్కరించారు.

# నూకలమర్రిలో మేరా బూత్ సబ్సే మస్బూత్ కార్యక్రమం

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్సే మస్బూత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భూపాల్‌లో మేరా బూత్ సబ్సే మస్బూత్ కార్యక్రమాన్ని సుమారు 10 లక్షల బూత్ కమిటీలతో లైవ్‌లో నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో బూత్ కమిటీలు పటిష్టపరచాలని గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్త వారి యొక్క బూత్ కమిటీలను పటిష్టంగా తయారు చేయాలని కోరుతూ మొన్నటికి మొన్న ఇంటింటి ప్రచారం మరియు కరపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వారి సమస్యలపై పోరాడాలని ప్రతిఒక్క కార్యకర్త వారి బూతు స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయాలని రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరేయబోతుందన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో మన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజలందరూ కూడా మార్పు దిశగా ప్రయాణిస్తున్నారని, బిజెపి వైపే వారి ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త మోడీ ఆశయాలతో మన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సూచనలతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, ఎంపిపి బంద మల్లేశం, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, గ్రామ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్, ఉప్పుల గౌతం, శక్తి కేంద్రం ఇంచార్జి సామోజి గౌతం, బీజేవైఎం మండల అధ్యక్షులు జంగం వంశీ, నాయకులు పర్శరాం, మధు, పరమేష్, మల్లికార్జున్, వెంకటేష్, అనిల్, నూకలమర్రి బిజెపి గ్రామ కమిటీ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడలో షూటింగ్ ప్రారంభం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని మహంకాళి ఆలయం ముందు పట్టణ ఎస్ఐ వెంకటరాజం ఆధ్వర్యంలో ఆషాడమాసం సందర్భంగా కోటి అమూల్య యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సాంగ్ షూటింగ్‌ను ప్రారంభించారు. నటీనటులుగా అమూల్య, స్రవంతి, డైరెక్టర్లుగా మారం ప్రవీణ్ కుమార్, కొరియోగ్రాఫర్‌గా గంగా శ్రీకాంత్‌లు సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. 2

## బోనాల పండుగకు హాజరైన ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లిలో ఆదివారం పోచమ్మ బోనాల వేడుకలు గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ బోనాల పండుగకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. వారివెంట కౌన్సిలర ఉల జడల లక్ష్మి శ్రీనివాస్, నీలం కళ్యాణి శేఖర్, పల్లపు లక్ష్మణ్, జడల చిన్న శ్రీనివాస్, వాసాల శ్రీనివాస్, చిలివేరి సత్తయ్య, కూరగాయల మల్లేశం, చిలివేరి అనిల్, శేఖర్, మల్లేశం, రాజు, మధు, కట్ల శ్రీనివాస్, శ్రీహరి తదితరులు ఉన్నారు

## అర్హులైన ప్రతి గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలి

చందుర్తి, ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని బిజెపి నాయకులు భూక్య తిరుపతి నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పోడు భూముల పట్టాలు అస్పష్టంగా ఉన్నాయని అధికార పార్టీ నాయకులకు కార్యకర్తలకు పోడు భూముల పట్టాలు అందుతున్నాయని అన్నారు. కొంతమంది గిరిజన నాయకులు మండల సర్వేయర్, అటవీ శాఖ అధికారులను మచ్చిక చేసుకొని పట్టాలు పొందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన ప్రతి గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని లేనిచో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.

## నేడే గురుపౌర్ణమి మహోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త :

గురుపౌర్ణమి సందర్భంగా వేములవాడ తిప్పాపూర్ షిరిడీ సాయిబాబా ఆలయంలో సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 5.30ని.లకు సాయిబాబాకు క్షీరాభిషేకం, పుష్పార్చన, ఉదయం 10 నుండి భక్తి సంగీత విభావరి, అన్నప్రసాద వితరణ, మధ్యాహ్నం హారతి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని షిరిడీ సాయిబాబా సేవా సమితి సభ్యులు కోరారు.




## రుద్రంగి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న చల్మెడ లక్ష్మీనరసింహరావు

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి పర్యటనలో భాగంగా ఆదివారం శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత చల్మెడ లక్ష్మీనరసింహారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహారావును ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు. దేవస్థానం చైర్మన్ కొమిరె శంకర్ దేవస్థాన సమస్యలను వారితో చర్చించారు. రుద్రంగి బిఆర్ఎస్ నాయకులతో మండల రాజకీయాల గురించి చర్చించారు. రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాల గురించి చర్చించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపిటిసి మంచె లావణ్య రాజేశంను పరామర్శించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడం లేదని ప్రజల ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడిశెట్టి ఆనందం, కేసిరెడ్డి నర్సారెడ్డి, ఉప్పులూటి గణేష్, మోతె నర్సయ్య, మాడిశెట్టి ప్రభాకర్, పాల నర్సయ్య, సావనపెల్లి నారాయణ, మంచె రమేష్, కాసోజి గణేష్, దాసరి గంగరాజం పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనమెత్తి శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనం నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు సమృద్ధిగా పడాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ పవన్ కుమార్, ఎర్ర శ్రీనివాస్, రేనికింది అశోక్, అయిత వెంకటేశ్వర్లు, గుండా అశోక్, మంచల రాజశేఖర్, మోటూరి శ్రీనివాస్, గందె నాగరాజు, గట్టు నగేష్, ఎర్ర మణికంఠ, ఎర్ర అభిషేక్, దిడిగ రమణ, సంతోష్, జిల్లా వేణు, గజవాడ నాగరాజు, మహిళలు తాటికొండ వాణి, ఎర్ర మంజుల, మంచాల సౌజన్య, బొద్ల స్వప్న, జిల్లా హాసిని, శ్వేత, చిట్టిమల్ల వసంత తదితరులు పాల్గొన్నారు.

## మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ఆవునూరి ప్రశాంత్ నీలిమ దంపతుల 4నెలల పసిబాబు గుండెకు, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడు తుండగా స్పందించిన మన చారిట బుల్ ట్రస్టు సభ్యులు ఆదివారం రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని ఆపరేషన్ నిమిత్తం మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించి బాబు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ప్రస్తుతం బాలుడు హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడూ తమ ట్రస్టు సాయం అందించడంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మోటూరి మధు, కొమ్ము నటరాజు, చేపూరి రమేష్, గజ్జెల రాజశేఖర్, విశ్వనాథుల శ్రీనివాస్, కట్ల శ్రీనివాస్, కొమురవెల్లి శివుడు, లాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఎంపీడీవో హత్యవెనుక ఉన్న దోషులను కఠినంగా శిక్షించాలి




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య హత్యవెనుక ఉన్న దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్‌చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, ఇర్రి అహల్య తోకలిసి కనకారెడ్డి మాట్లాడుతూ భూకబ్జా ఖూనీకోర్ గిరబోయిన అంజయ్య భార్య భాగ్యలక్ష్మిని జనగామ జడ్పీవైస్ ఛైర్‌పర్సన్ పదవినుంచి బర్తరఫ్ చేయాలని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన నైతికతను నిరూపించుకోవాలని, అదేవిధంగా గంగరబోయిన సుభద్ర దారుణ హత్యవిషయంలో జనగామ ఆస్పత్రి డాక్టర్ ఇచ్చిన తప్పుడు నివేదిక వెనుక జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ సుగుణాకర్‌రాజు పాత్ర ఉన్నట్లు అనుమానం ఉందని ఆరోపించారు. సుభద్ర పోస్టుమార్టం విషయంలో తప్పుడు రిపోర్టు ఇచ్చిన వైద్యుడు డాక్టర్ రాహులన, డాక్టర్ ప్రదీప్‌లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్, అలాగే తెలంగాణ మెడికల్ కౌన్సిలన డాక్టరన సుగుణాకర్‌రాజును ఆరునెలలపాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వ్యులుజారీ చేసినా నేటికీ విధుల నుంచి తొలగించకపోవడం చూస్తుంటే తెలంగాణ మెడికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి అలాగే హెల్త్ మినిష్టర్ హరీష్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి దీని వెనుకాల పాత్ర ఉన్నట్లు అనిపిస్తుందని సీపీఎం నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ డాక్టర్లు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా వివరించాలని సూచించారు. విలేకరుల సమావేశంలో డీవైఎఫ్ఐ కార్యదర్శి దూసరి నాగరాజు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్వి సురేష్‌నాయక్, కనకాచారి పాల్గొన్నారు.

# వైశ్యా లైమ్ లైట్ అవార్డు అందుకున్న జైన రమేష్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు ఉమ్మడి రాష్ట్రాలలో నిర్వహించినటువంటి వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ ప్రధానోత్సవం శనివారం హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ జేఆర్సీ కన్వెన్షన్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్రాల్లోని పలు ప్రముఖ వాణిజ్య సంస్థలు ప్రధానం చేశాయి. అందులో ముఖ్యంగా వాసవి గ్రూప్ ఆఫ్ కంపెనీస్, మానేపల్లి జ్యువెలర్స్, ఇమ్మడి టీవీ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ అవార్డ్స్ నందు రెండురాష్ట్రాల్లో మోస్ట్ పాపులర్ వైశ్య మెన్ అనగా వైశ్యుల్లో ఎక్కువ ప్రజాదరణ పొందిన పురుషుడు విభాగం ఆన్‌లైన్ ఓటింగ్ ద్వారా నిర్వహించిన కార్యమ్రంలో రెండురాష్ట్రాల నుంచి 78మంది నామినేషన్ అయ్యారు. మొదటి ఐదుగురుకి అవార్డ్సును ప్రధానం చేశారు. అందులో భాగంగా జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ఆర్యవైశయ ముద్దుబిడ్డ జైన రమేష్ 7,777ఓట్లు పొంది నాల్గవ స్థానం పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, పర్యాటక శాఖ పూర్వ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గ్తు చేతుల మీదుగా అవార్డును పొంది సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో విశిష్ఠ అతిథులుగా ప్రముఖ హీరో సుమన్, దర్శకులు ఎస్‌వీ.కృష్ణారెడ్డి, ప్రముఖ వైశ్య పెద్దలు కోలేటి దామోదర్‌గుప్తా తదితరుల చేతుల మీదుగా అవార్డును జైనరమేష్ స్వీకరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందినందుకు చాలా ఆనందంగా ఉందని, తనపై అత్యంత ప్రజాదరణ ఉండడం వల్ల అంతేబాధ్యత కూడా తనపై ఉందని, ఇంకా రెట్టింపు ఉత్సాహంతో సమాజ సేవలో పాల్గొని తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియచేశారు. కార్యక్రమంలో పజ్జూరిగోపయ్య, మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, బిజ్జాల నవీన్‌కుమార్, మర్యాల అశోక్, గాదే వేణు, శర్విరాల ఉపేందర్, తొడుపునూరి ప్రసాద్, బచ్చు అశోక్, హరీష్, నటరాజ్, రామకృష్ణ, కృష్ణ, కుమార్ పాల్గొన్నారు.

## జనగామ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎంపిక



**జనగామ, జూలై 2 ప్రభాతవార్త :**
స్థానిక బతుకమ్మ కుంట వైఎస్ ఎస్ ఆర్ లయన్స్ భవన్‌లో జనగామ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అడ్హాక్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పింగిల్ రమేష్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా అర్జున, పద్మశ్రీ, ద్రోణచార్య అవార్డు గ్రహీత భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్, తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరి పుల్లెల గోపిచంద్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తరువాత రాష్ట్రంలో బ్యాడ్మింటన్ క్రీడకు ఆదరణ పెరిగిందని అనేకమంది క్రీడాకారులు శిక్షణపొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి అనేక పథకాలు సాధించారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని జనగామ జిల్లా క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నకోవడం జరిగింది. అధ్యక్షులుగా గోపగోని సుగుణాకర్,ప్రధాన కార్యదర్శిగా కైరిక హనుమంతరావు, కోశాధికారిగా మర్యాల రమేష్‌బాబు, ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా మైకేల్ కార్యవర్గ సభ్యులుగా తిప్పారపు శ్యాం, కానుగంటి శేఖరన, కుర్నాల అనిల్‌కుమారన, గజ్జెల రాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ట్రేజరర్ కె.పాణిరావు, వరంగల్ జిల్లా ట్రెజరర్ డి.నాకిషన్, సంయుక్త కార్యదర్శి కొమ్ము రాజేందరన, శ్రీనివాస్‌రెడ్డి, గంగిశెట్టి మనోజ్‌కుమారన, అశోక్, రవి, వినోద్, మనోహర్, హరీష్ పాల్గొన్నారు.

## విశ్వగురువుగా భారత్‌ను తీర్చిదిద్దిన మోడీ



**కొడకండ్ల, జూలై 2 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో ఆదివారం మేరా బూత్ మజ్బూత్ బూత్ హై కార్యక్రమంలో భాగంగా తమిళనాడు నుంచి విచ్చేసిన సల్పకాల విస్తారక్ ఆ రాష్ట్ర బూత్ సశక్తికరన్ ఇన్‌చార్జి టి.రాజేష్‌కుమార్ హాజరై మండలంలో పర్యటన చేస్తూ మండలకేంద్రంలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ తీసుకొచ్చిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా దేశంలోని 80కోట్ల మంది ప్రజలకు గత మూడుసంవత్సరాల నుంచి ఉచితంగా రేషన్ బియ్యం అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు ఆర్థికసంగం నుంచి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం ద్వారానే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రధాని మోడీ తీసుకొచ్చిన సంస్కరణలు, తెలిపారు. దేశం కొన్ని రోజుల్లో ప్రపంచానికి నరేంద్రమోడీ నేతృత్వంలో విశ్వగురువుగా అవతరించబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి సోమన్న, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజాల శ్రీనివాస్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు పనసరాములు, దామెర ఆంజనేయులు, హరిబాబు, సురేష్‌గౌడ్, కప్పల నాగయ్య, చిట్టిమల్ల రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీ

-కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వరన దిడ్డి నవీన్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పారదర్శకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల మొదటిస్థాయి తనిఖీ ప్రక్రియను నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్ దిడ్డి నవీన్ తెలిపారు. జిల్లాలో మూడు నియోజకవర్గాలు 857పోలింగ్‌కేంద్రాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల తనిఖీ ప్రక్రియ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల విభాగం సిబ్బందిచే గత నెల 24నుంచి జూలై 4వరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ తనిఖీలను శని, ఆదివారాలలో కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్ దిడ్డి నవీన్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లా ఉప ఎన్నికల అధికారి ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు జిల్లాలోని అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల మొదటి స్థాయి తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఈ తనిఖీలు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్లచే ఈవీఎం మిషన్ల తనిఖీ ఎలాంటి అపోహలకు సందేహాలకు తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. మొదటిస్థాయి తనిఖీల్లో భాగంగా రేపు, ఎల్లుండి ప్రజాప్రతినిధుల సమక్షంలో మాక్‌పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ మాక్ పోలింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులు వారి వారి సందేహాలను స్వయంగా నిర్వృత్తి చేసుకోవచ్చని జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ మాక్ పోలింగ్‌లో పాల్గొనాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం తహసీల్దార్ బి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ జనగామ నూతన జిల్లా కన్వీనర్‌గా తోట హృతిక్‌సాయి




**జనగామ టౌన్, జూలై 2 ప్రభాతవార్త :**
ఏబీవీపీ ప్రాంత అభ్యాసవర్గ ఇటీవల పాలమూరులో నిర్వహించారు. ఈ అభ్యాసవర్గలో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి జనగామ నూతన జిల్లా కన్వీనర్‌గా తోట హృతిక్‌సాయిని నియ మిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో విద్యారంగ సమస్యలపట్ల అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. గతం కళాశాల ప్రెసిడెంట్‌గా నగర కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారన్నారు. హృతిక్‌సాయి ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ థర్డ్ ఇయర్ చదువుతున్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగ సమస్యలపై ఉద్యమిసానతరని ఆశిస్తూ జిల్లా కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు తెలిపారు. అనంతరం హృతిక్‌సాయి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు జానరెడ్డి, తనకు సహకరించిన వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగాఎన్నికైన హృతిక్‌సాయి కి పొన్నాల రమేస్, గుంటుపల్లి కార్తికన, వంశీ, అరవింద్, ఉమేష్, నవీన్, అజయన, ఉదయ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## వానదేవతకు వందనాలు చేసిన చిన్నారులు

**చిల్పూర్, జూలై 2 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఆదివారం చిన్నారులు వానదేవతలకు శతకోటి వందనాలు చేశారు. చిన్నారులు పాతరోజుల ప్రకారం రెండు కప్పలను ఒక రోకలికి కట్టి వాటిని అలంకరణచేసి ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లికి నీళ్లపోస్తూ కప్పతల్లి ఆడారు. అనంతరం ఊరుబయట వనభోజనాలకు వెళ్లి రావడం జరుగుతుందన్నారు.

# క్రీడ పాఠశాలలో ప్రవేశం కోసం ఎంపికపోటీలు

**-ఎంఈఓ మధుసూదనచారి**



**మానకొండూర్, ప్రభాతవార్త :**
2023-24 విద్యా సంవత్సరానికి గాను క్రీడాపాఠశాలలో ప్రవేశం కొరకు మండలస్థాయి క్రీడా పోటీలను ఈనెల 4,5వ తేదీలో మానకొండూర్ ప్రభుత్వ పాఠశాల(బాలుర)లో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ మియాపురం మధు సూదనాచారి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన నాలుగో తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు మూడో తరగతి పూర్తిచేసి 4వ తరగతి చదువుతుండాలని, 01-09-2014 నుండి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. అలాగే 5వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 4వ తరగతి పూరి చేసి, 5వ తరగతి చదువుతు ఒడాలని, 01-09-2013 నుండి 31-08-2014 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. క్రీడ ఎంపిక పోటీలకు విచ్చేస్తున్న అభ్యర్థులు దిగువ తెలిపిన ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని, స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్, జనన ధృవీకరణ పత్రం పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు(4), వెంట తెచ్చుకోవాలని, క్రీడ ఎంపిక పోటోల్లో ఎత్తు, బరువుతో పాటు, 30మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6న10 షటిల్ రన్, స్టాండింగ్ వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్‌త్రో, 800మీటర్స్ రన్, ఫ్లెక్సీబిలిటీ టెస్ట్ పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ తెలిపారు.

# వైభవంగా పెద్దమ్మతల్లి బోనాలు జాతర

**-ఎమ్మెల్యే రసమయి, సుడా చైర్మన్ జివిఆర్ ప్రత్యేక పూజలు**



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ మండలకేంద్రంలో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి బోనాలు, జాతర కన్నుల పండువగా వైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు ఇంటింటా మహిళలు బోనాలు చేసి డప్పు చప్పుళ్లతో ర్యాలీగా పెద్దమ్మతల్లి దేవాలయా నికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర సాంస్కృతిక సారధిచైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడాచైర్మన్ జివి.రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పెద్దమ్మతల్లి జాతరలో పాల్గొని, నియోజకవర్గ ప్రజలను పెద్దమ్మతల్లి చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ముందుగా జాతరకు విచ్చేసిన ముఖ్య అతిథులకు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ పిట్టల కవితమధు, రామంజనేయులు, సులోచనశ్యాంసోన్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నెల్లి శ్రీనివాస్, సందీప్, అంజయ్య, ఎద్దు స్వప్న, రమేష్, కిరణ్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వస్తే వంటగ్యాస్ రు.500లకే

**-డిసిసి అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ**



**మానకొండూర్, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కాంగ్రేస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక వంటగ్యాస్‌ను 500రూపాయలకు అందిస్తామని పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని అన్నారం గ్రామంలో పల్లె పల్లెకు కవ్వంపల్లి గడపగడపకు కాంగ్రేస్ కార్యక్రమంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రేస్ నాయకులు గ్రామంలో గడపగడపకు వెల్లి బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చుకున్న ప్రజలను మోసం చేస్తున్నారని రాబోయే రోజుల్లో ఆ పార్టీలకు బుద్ధిచేప్పాలన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇల్లు లేని పేదలకు 5లక్షల రూపాయలకు ఇల్లు నిర్మిస్తామని పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని కాంగ్రేస్‌పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, గసిగంటి సంపత్, మర్రి ఒదెలు, గ్రామ కాంగ్రేస్ నాయకులు అరెల్లి మల్లయ్య, వందల మల్లేశం,, కొండయ్య, మహేందర్ పాల్గొన్నారు.

# బస్సుల కోసం ఎంసిపిఐయు నిరసన



**కేసముద్రం, జూలై 2, ప్రభాతవార్త**
కేసముద్రం నుండి గూడూరు, తొర్రూరు పట్టణాలకు ఆర్టీసి బస్సులు నడపాలని అధికారులను కోరినప్పటికీ వారు పట్టించుకోని తీరును నిరసిస్తూ ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యం లో ఆదివారం కేసముద్రంలో కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యుడు జాటోతు బిచ్చానాయక్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో చెవుల్లో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం నుండి గూడూరు, తొర్రూరు ప్రాంతాలకు బసు ్సలు నడపాలని విజ్ఞప్తులు, ఆందోళనలు చేపట్టినా ఆర్టీసి వారికి చీమ కుట్టినట్టు కూడా లేదని అన్నారు. అతి పెద్ద వ్యవసాయమార్కెట్‌కు కేంద్రంగా ఉన్న కేసముద్రం పట్టణానికి గూడూరు, తొర్రూరు ప్రాంతాల నుండి ప్రజలు నిత్యం వస్తుంటారని, ప్రయాణ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. బస్సులు నడిచేందుకు అనుకూలంగా ఈ రెండు ప్రాంతాలకు రోడ్లు ఉన్నప్పటికీ పట్టించుకోక ోవడం దురదృష్టకరమన్నారు. గూడూరు, తొర్రూరు ప్రాంతాలకు బస్సులు నడిపే వరకు తమ పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు సాయితేజ్, పానుగంటి సందీప్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు విన్నర్‌బాబు మృతి

**-అంతిమయాత్రలో ఎమ్మెల్యే రసమయి, సుడా చైర్మన్ జివిఆర్**



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండలంలోని గంగిపల్లి గ్రామంలో రాసూరి విన్నర్‌బాబు(40)అనే బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతిచెందాడు. ఆదివారం రాష్ట్ర సాంస్కృతిక సారధిచైర్మన్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అంతిమయాత్రలో పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ మాశం శాలినిసాగర్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి సంపత్‌గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్‌గౌడ్, కార్పోరేటర్ వాల రమణారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శాతరాజు యాదగిరి, కడారి ప్రభాకర్, ముల్కల కరన్, సుధాకర్, యామ శ్రీనివాస్, వాల అంజిత్‌రావు, ముక్కెర సతీష్, వార్డు సభ్యుడు వాల ప్రదీప్‌రావు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెగడపల్లి, ప్రభాతవార్త :**
పెగడపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం 1988-89 సంవత్సరంకు చెందిన 10వ తరగతి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి దీవెనలు పొందారు. బాల్యంతో తమ తమ అభిప్రాయాలను మిత్రులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, గురువులు కిషన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప అండ

**రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల**



**పెగడపల్లి, ప్రభాతవార్త :**
పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప ఆండగా నిలుస్తుందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన బాధినేని సులోచనకు రూ.13 వేయిలు, రాజుల లక్ష్మీకి రూ.15 వేయిలు, లింగయ్యకు రూ.17 వేయిలు, అనంతుల గంగయ్యకు రూ.25 వేయిలు, రాచర్ల నర్సమ్మకు రూ.25 వేయిల ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి ఈశ్వర్ కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఆధివారం లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధు, నాయకులు చిందం తిరుపతి తదితరులు ఉన్నారు.

# ముదిరాజుల ఐక్యత చాటాలి-రాగుల బలరాం

బొమ్మలరామారం ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో ముదిరాజుల ఐక్యత చాటాలని బొమ్మలరామారం ముదిరాజ్ సంఘం అధ్యకులు రాగుల బలరాం అన్నారు. ఆదివారం మండలంలోని ఓం శివ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మాట్లాడుతూ.. పార్టీలు వేరైనా ముదిరాజులు గ్రామ, మండలంలో ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నామని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తమ ముదిరాజులను బీసీడీలుగా గుర్తిస్తున్న ఈ ప్రభుత్వాలు బీసీ ఏగా తమను గుర్తించాలని, ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని అన్నారు. నిరుపేదలైన ముదిరాజులా కోసం ఈ నూతన కమిటీ మండలంలో కొత్త కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ నిర్ణయించిందని, దాంట్లో భాగంగా నిరుపేదలైన విద్యార్థులకు అక్షర జ్యోతి కింద అర్హులైన విద్యార్థులకు పై చదువుల నిమిత్తం ఆర్థిక సాయం చేస్తామని ఆయన అన్నారు. ముదిరాజుల్లో చనిపోయిన నిరుపేదలకు ఆర్థికసాయంగా రూ.5వేలు అంతిమయాత్రకు ఇస్తామని ఆయన అన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి కుక్కదువ్వ గణేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉం ఈ బాధ్యత ఇచ్చినందుకు ముదిరాజ్ కులస్థు కష్టనష్టాలను, సమస్యలను పరిష్కరించే విధంగా కొట్లాడుతానని



ఆయన అన్నారు. అనంతరం కమిటీలో ఉన్న మెంబర్లకు ప్రమాణ స్వీకారం చేయిం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పాశం సంజయ్‌బాబు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి వెంట నరసింహ ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు బోనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, నాయకులు దండు యాదగిరి, సత్యనారాయణ, రవిశంకర్, పండు ప్రభాకర్, పండుగ ఝాన్సీ, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి స్పోర్ట్స్ లవర్స్ యూత్ ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :




ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలో స్పోర్ట్స్ లవర్స్ యూత్ ఆధ్వర్యంలో బందారు గోపి మరణించినందుకు గాను ఆ యూత్ ఆధ్వర్యంలో రూ.6వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ అచింతల అహల్య భిక్షపతి, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు సోమనబోయిన నరసింహ, యూత్ సభ్యులు వడ్డేపల్లి సాయికుమార్, కందుల సంతోష్, సోమనబోయిన విజయ్, గుండ సోమప్ప, మారుపాక లోకేష్, వడ్డబోయిన అమర్నాథ్, సుధగాని కమల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు వెంకటయ్యకు నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు మండలంలోని పల్లెర్ల గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సభ్యుడు ఉప్పరపోయిన వెంకటయ్య శనివారం మరణించడంతో ఆదివారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మరణించిన వెంకటయ్య భౌతిక భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ముత్యాల వెంకట మండల కార్యదర్శి జల్లి రాములు, మండల సహాయ కార్యదర్శి వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు సోలిపురం లింగారెడ్డి, గుర్రం రాజమణి, శాఖ కార్యదర్శి అంబోజు రాములు, గోపనపోయిన గోపాలు, కంబాలపల్లి ఐలయ్య, కిష్టయ్య, నిమ్మరెడ్డి లింగారెడ్డి, వస్తువుల ఎల్లయ్య, మేడి పోచయ్య, కోట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎంగా బాధ్యతలు తీసుకున్న రాంప్రసాద్‌కు సన్మానం

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపాలిటీ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాంప్రసాద్ ఇంచార్జి హెచ్ఎంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని స్థానిక మార్నింగ్ వాకర్స్ రన్ వారియర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూరు మాజీ ఎంపీటీసీ జంగ శ్రీనివాస్, గ్రూప్ సభ్యులు వీరవల్లి ప్రవీణ్‌కుమార్, మర్రి అనిల్‌కుమార్, చేతరాసి వెంకన్న, చొల్లేటి సోమేశ్వర్, పురుగుల శ్రీను, వాసం వేదవ్యాస్, ఎండి.జమాల్, ఆవుల వెంకన్న, ఆంజనేయులు, కూరెళ్ల రవి, కూరెళ్ల ఇంద్రశేఖర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజేపీ నేతల విస్తృతప్రచారం

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని నాలుగు బూతుల్లో ఆదివారం మున్సిపల్ బీజేపీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ నరేంద్ర మోడీ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విస్తారక్ బోనం రామ్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు, ప్రధాన కార్యదర్శి సజ్జనం మనోహర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, పట్టణ కార్యదర్శి టంగుటూరి వెంకన్న, యువ మోర్చా జిల్లా కార్యదర్శి సొల్లేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి బీజేపీ విస్తృత ప్రచారం

మోటకొండూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని దిలావర్ పూర్ గ్రామంలోని బూత్ నెంబర్ 222లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ఈ 9 సంవత్సరాలలో ప్రధాని మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, తెలంగాణలో బీజేపీని ఆదరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పిసరి తిరుమల్‌రెడ్డి, జిల్లా ఎస్‌సి మోర్చా ఉపాధ్యక్షులు బైరపాక స్వామి, సీనియర్ నాయకులు ఎర్రగొల్ల పాండు, బూత్ అధ్యక్షులు సీస సత్యనారాయణ గౌడ్, బిజెపి నియాకులు పల్లా జితేందర్‌రెడ్డి, పల్లా రమణరెడ్డి, బుషబోయిన రమేష్, గొలన శేఖర్, నుచ్చు క్రాంతికుమార్, చెక్క నరేష్, చెక్క భరత్, భీమరి సిద్ధులు, నిడిగొండ విఠల్, బుర్ర యాదగిరి, గుత్తా ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలో 4 రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న దార బిక్షం కుటుంబానికి ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు, గుండాల మండల ఇంచార్జి బొట్టు అబ్బయ్య, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్, బిజేవైఎం ఆలేరు నియోజకవర్గ కో కన్వీనర్ విజయ్‌రెడ్డి, కార్యదర్శి నర్సింహ, దళిత మోర్చా అధ్యక్షులు చేడే నాగన్న, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లేపాక పద్మ, అంబాదాస్ నాయకులు కృష్ణ, యాకన్న, పోచంపల్లి శ్రీకాంత్, దార సైదులుపాల్గొన్నారు.


## ఆత్మకూరు (ఎం) మండల పాల ఉత్పత్తిదారుల నూతన సంఘం ఎన్నిక

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సంఘం కమిటీ నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా శ్రీరాముల భవనాబుషిని ఎన్నుకోగా డైరెక్టర్లుగా పెద్దిరెడ్డి సుధాలక్ష్మి, కొట్టెకోల చిన్నయాదయ్య, పన్నాల ఎల్లారెడ్డి, కొమురెల్లి మంగారెడ్డి, చుంచు మల్లయ్య, చిన్నం కైలాసం, చిన్నం ముత్యాలు, చిరబోయిన ఎల్లమ్మ, లగ్గాల శంకరయ్యలను ఎన్నుకున్నారు.

## ఆలేరులో కాషాయ జెండా ఎగురవేస్తాం

గుండాల ప్రభాతవార్త:



మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గుండాల మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, నూనె గూడెం గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు మరాటి బీరప్ప ఆధ్వర్యంలో గడప గడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మదన్ మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, బూత్ అధ్యక్షులు రామకృష్ణ, గంగాపురం నవీన్, కావటి శేఖర్, పరుశరాములు, మహిళ నాయకురాలు అండాలు, ననుబోతు రాజు, ఎరుకల శ్రీను, కప్పెర నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

నాగార్జునసాగర్, జులై 2, (ప్రభాతవార్త):
ఫైలాన్ కాలనీలోని సాయిబాబా మందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని సాయిబాబా మందిరాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరం అర్చకులు పోచంబోట్ల శంకర్‌శర్మ మాట్లాడుతూ గురుపౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు ఓంకార ఆరాధనతో స్వామి వారి కార్యక్రమాలు ప్రారంభమై స్వామి వారికి అభిషేకాలు, సామూహిక వ్రతాలు,



ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ఉన్నట్లు ఆయన తెలిపారు.

# మానవత్వం చాటుకున్న శ్రీనివాస్ రెడ్డి

నార్కట్‌పల్లి, జులై 2 (ప్రభాతవార్త)
మండలంలో ఆపదలో ఉన్నవారికి ఎల్లవేళలా నేనున్నానంటూ ముందుకు వచ్చే జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 పాశం శ్రీనివాస్ రెడ్డి మరోమారు మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవలి మండల కేంద్రానికి చెందిన జాఫర్ భాయ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఐతరాజు వెంకన్న, జిల్లా చిన్న, తొగురువెల్లి నాగరాజు, సైరబోయిన ప్రసాద్, పెద్దింటి అనిల్ రెడ్డి, రెడ్డివల్లి వెంకన్న, మందడి సంజీవ, బందారపు సాయి రెడ్డి, ప్రజ్ఞాపురం అశోక్,



అఖిల్, మహేష్, అంజి, సత్తి, శ్రవణ్, శంకర్ , గణేష్, మచ్చగిరి, మోయిన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి

నార్కట్‌పల్లి, జులై 2 (ప్రభాతవార్త)
ఇళ్ళు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టివ్వాలని ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఇల్లులేని పేదలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు మాట్లాడుతూ ప్రభుత్వం సర్వేలు చేసి మరీ ఇళ్ళ స్థలాల సేకరణ కోసం భూమిని గుర్తించి పల్లె ప్రకృతి వనాలు, మిషన్ భగీరథ ట్యాంకులు, రైతు వేదికలు, స్మశాన వాటికలు వంటివి నిర్మించారు కానీ పేదలకు నిలువ నీడ చూపడంలేదని ఆవుదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూం ఇళ్ళ పేరుతో ఇళ్ళ స్థలాల పంపిణీ జీఓను రద్దు చేసిన ప్రభుత్వం వెంటనే దానికి పునరుద్ధరించి ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, అదే విధంగా గృహలక్ష్మి పథకంలో బిల్లులను వెంటనే చెల్లించాలలని డిమాండ్



చేశారు. ఇల్లులేని నిరుపేదలందరూ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, ఐద్వా సంఘం నాయకులు కుమ్మరి పద్మ, దండు పద్మ, పుష్ప, లక్ష్మమ్మ, నరసమ్మ, ఈదమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి స్మృతులు మధురాతి మధురం ...

### -42 ఏండ్ల తరువాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1980 -81 సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక సౌభాగ్య రిసార్ట్‌లో జరుపుకున్నారు. ముందుగా ఆనాటి ఉపాధ్యాయులైన రావి భద్రారెడ్డి, బస్వరావు, రాంచంద్రలి, ఎం.నర్సింహారెడ్డి, ముత్యయ్యలను ఘనంగా సన్మానించారు. 52 సంవత్సరాల తరువాతన కలుసుకోవడంతో ఆనాటి స్మృతులను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన దజవెల్లి రమేష్‌బాబు, తాద్క వెంకటేష్, సింభు వెంకటేష్, వానం బాలరాజు, వల్లెపాటి బాలయ్య, మిట్ట నర్సింగ్, దేవ అజకిత్, వీ.పద్మ, గోర్ల యశోద, కీసరి బాలరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విమాన గోపురం స్వర్ణ తాపడానినికి రూ.55,03,500ల విరాళం

### -స్వామి వారికి సమర్పించిన ఎమ్మెల్యే వివేకానంద

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దేవస్థాన దివ్య విమాన గోపురం స్వర్ణ తాపడానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తరుపున కే.పీ.వివేకానంద్‌గౌడ్ రూ.55,03,500ల విరాళంను మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావు సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన డీఈవో భాస్కర్, ఏఈవో రాంమోహన్, దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలలో విజేతగా జెన్కో టీం


నాగార్జునసాగర్, జులై 2, (ప్రభాతవార్త):



నాగార్జున సాగర్ పోలీస్ శాఖ ఆదివారం ఫైలాన్‌కాలనీలోని కృష్ణా రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో జెన్కో టీం విజేతగా నిలువగా ద్వితీయ స్థానంలో కృష్ణా రిక్రియేషన్ క్లబ్ టీం నిలిచింది. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సిఐ బీసన్న, ఎస్ఐ సురేష్, ఎస్‌పిఎఫ్‌ఆర్ఐ భాస్కర్, నందికొండ మున్సిపల్ చైర్మన్ రఘువీర్, నందికొండ మున్సిపల్ చైర్మన్ నలహాదారు శరత్‌రెడ్డి, బీసి సంఘం నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, మంగుతా నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్‌కు మాతృవియోగం..పరామర్శించిన వేముల

నార్కట్‌పల్లి, జులై 2 (ప్రభాతవార్త)



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రహీంఖాన్‌కు మాతృవియోగం కలిగింది. అనారోగ్యం కారణంగా ఆయన మాతృమూర్తి అమీన్ బీ మృతి చెందగా ఆమెకు నివాళులు అర్పించి రహీంఖాన్‌ను పరామర్శించడానికి జిలాల , నియోజకవర్గ, మండల నాయకులు నార్కట్‌పల్లికి చేరుతున్నారు. ఆదివారం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం ఆదివారం ఆమె మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించినవారిలో నాయకులు పుల్లెంల అచ్చాలు, రుద్రోజు శేఖర్, జెనిగె కనకయ్య, గడ్డం పశుపతి తదితరులు ఉన్నారు.

## మల్లేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, జులై 2 (ప్రభాతవార్త)



ఇటీవలి ప్రమాదవశాత్తు మృతి చెందిన యేళ్ళ మల్లేష్ కుమారుడు శివ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. అందకుముందు ఆయన శివ చిత్రపటానికి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కలిగించారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, నాయకులు బొబ్బలి దేవేందర్, రమేష్, సిరిపంగి స్వామి, రమేష్, ఏళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్‌కు నివాళులు అర్పించిన ప్రజాప్రతినిధులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



ఇటీవల తెలంగాణ ఉద్యమ కారుడు మరియు ప్రముఖ గాయకుడు సాయిచంద్ హఠాన్మరణం చెందిన విషయం విధితమే. కాగా ఆదివారం సాయి చంద్ కుటుంబాన్ని శాసనసభ చైర్మన్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సురేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పరామర్శించారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండగా ఉంటాయని సాయిచంద్ కుటుంబానికి హామీ ఇచ్చారు.

# పోటా పోటీగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలు



## - ఒకే గ్రామం పార్టీ జెండా గద్దెలు రెండు
## - అయోమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుతో పార్టీ అభిమానులు, కార్యకర్తలు అయోమయానికి, అసహానానికి గురవుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, ఒక్కసారిగా తెలంగాణలో రాజకీయ సమీకరణలు మారిపోయి రాష్ట్రంలో కాంగ్రెస్ శ్రేణులో నూతనోత్సాహం పెల్లుబికింది. అటువంటి తరుణంలో పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలకు మనోనిబ్బరాన్ని కలిగిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిందిపోయి ఎన్నో రోజులుగా మండలంలోని కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య అంతర్గత పోరు నడుస్తున్న విషయం బహిరంగ రహస్యమే అయినా జెండా పండుగ కార్యక్రమంలో ఆ విబేధాలు ఆదివారం స్పస్టంగా బయటపడ్డాయి. బందనకల్ గ్రామంలో ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో పార్టీకి చెందిన ఓ రాష్ట్ర నాయకుడు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయగా, అదే గ్రామంలో మరో రాష్ట్ర నాయకుడు, ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. ఎవరికి వారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పుకొస్తున్నా ద్వితీయ శ్రేణి నాయకత్వం నుంచి కార్యకర్తల వరకు అంతర్గత పోరు పార్టీకి నష్టం చేకూరుస్తుందని మదనపడుతూ బాహాటంగానే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గతంలో పార్టీ జిల్లా అధ్యక్షుడి ముందే వాగ్వాదానికి దిగిన సంఘటనలు ఉన్నా పార్టీ హైకమాండ్ దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడంతో విబేధాల పోరు మరింత ముదిరిపోతుంది. కావునా ఇప్పటికైనా జిల్లా నాయకత్వం రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టి నేతలను సమన్వయం చేయకపోతే రానున్న ఎన్ని కల్లో నియోజక వర్గంలో బలోపేతంగా ఉన్న ప్రత్య ర్థులను ఎదుర్కోవడం కష్టం అవుతుందని పార్టీ అభి మానులు, కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఒకే గ్రామంలో రెండు జెండా గద్దెలను ఏర్పాటు చే యడమే కాకుండా ఒకే రోజు వేరు వేరుగా అదే గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించడం మండలంలో చర్చనీయాంశమైంది.






# సింగరేణి ఉద్యోగులకు నేడు కొత్త వేజ్‌బోర్డు జీతాల చెల్లింపు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో ఇటీవలనే కుదిరిన 11వ వేజ్‌బోర్డు వేతనాలను సింగరేణి కార్మికులకు తక్షణమే అమలు జరపాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు ఫైనాన్స్, పర్సనల్ డైరెక్టర్ ఎన్.బలరాం స్వీయ పర్యవేక్షణలో యుద్ధ ప్రాతిపాదికన ఏర్పాట్లు పూర్తి చేసి, జూన్ నెల జీతాలను నేడు కార్మికుల ఖాతాలలో జమా చేయనుంది. గత పది వేజ్‌బోర్డు జాతీల అమలుతో పోలీస్తే ఇది ఒక సంచలన నిర్ణయంగా పేర్కొనవచ్చని తెలిపింది. గతంలో వేజ్‌బోర్డు నిర్ణయాలు జరిగిన తర్వాత జీతాల చెల్లింపునకు నెలల తరబడి సమయం పడుతుండేదని, పైగా కోల్ ఇండియాలో అమలు జరిపిన తరువాతనే సింగరేణిలో అమలు జరిపుతుండే వారు కానీ ఈ సారి దీనికి భిన్నంగా కోల్ ఇండియా కన్నా ముందే సింగరేణి కార్మికులకు కొత్త వేజ్‌బోర్డు జీతాలు అందించడం విశేషం. కొత్త జీతాల అమలు వల్ల సింగరేణి యాజమాన్యం ఏడాదికి సుమారు 1000 కోట్ల రూపాయల అదనపు వ్యయాన్ని భరించాల్సి ఉంటుందని, అయినప్పటికీ కార్మికుల అబీష్టం మేరకు తక్షణమే కొత్త జీతాలు అమలు జరపాలని నిర్ణయించామని, చైర్మన్ అండ్ ఎండి ఆదేశాల మేరకు జీతాల చెల్లింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేశామని డైరెక్టర్ ఎన్.బలరాం తెలిపారు.








# తెలంగాణలో బిఆర్ఎస్ రాక్షస పాలన కొనసాగిస్తుంది

## - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
## - టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌తో కలిసి సభకు తరలివెళ్లిన జిల్లా అధ్యక్షుడు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్ఎస్ రాక్షస పాలన కొనసాగిస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన జనగర్జన సభకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ భారీ కాన్వాయ్‌తో బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుతుందని అన్నారు. రాష్ట్రంలో యువతను తప్పుదోవ పటిస్తూ నిరుద్యోగులను ఆఖరికి అడుక్కుతినేలా దిగజారే పరిస్థితికి బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలంతా సుఖ సంతోషాలతో, సుబిక్షంగా ఉంటారని, కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్సేనని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా, సిఎల్‌పి నేత బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఈ సభను నిర్వహించడం జరిగిందని తెలిపారు.








# జిఎం కాలనీలో మహాజన్ సంపర్క్ అభియాన్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ 29వ డివిజన్ జిఎం కాలనీ శక్తి కేంద్రం పరిధి 83, 84 పోలింగ్ బూత్‌లలో ఆదివారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ ఇంటింటికి తిరుగుతూ గత 9 ఏళ్ల కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలను అందజేసి, ఇంటికి స్టిక్కర్లను అంటించి, మిస్డ్ కాల్ ఇప్పించారు. బిజెపి సీనియర్ నాయకులు, 29వ డివిజన్ బిజెపి ఇన్‌ఛార్జి మామిడి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు వడ్డెపల్లి సదానందం, మామిడి సంపత్, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ పి.మల్లికార్జున్, బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సొమారపు లావణ్య అరుణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ, బిజెపి నాయకులు మాతంగి రేణుక, అడ్డూరి రాజేష్, మాల్లెపూడి ప్రతాప్ రాజు, బుంగ మహేష్, గాండ్ల స్వరూప, మామిడి వీరేశం, భరత్ తదితరులున్నారు.









# కుల వృత్తుల అభివృద్ధికి కృషి

## - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ సంస్థల దోబీ సేవలను ఇక నుండి రజక సొసైటీలకే కేటాయించాలని ప్రభుత్వం జీవో 102ను జారీ చేయగా ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన జగిత్యాల జిల్లా రజక సంఘం నాయకులు. తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులు అభివృద్ధికి అధిక ప్రాధాన్యం,గురుకుల పాఠశాలల ఏర్పాటు ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు విద్యార్థులకు చాలా ఉపయోగం జరుగుతుందన్నారు. రజకుల కుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రంలో కృషి చేస్తున్నామని, నిరుపేదలు ఆత్మగౌరవంతో ఉండటానికే డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం చేపట్టామని, త్వరలోనే డబుల్ బెడ్ రూం పంపిణీ కార్యక్రమం చేపడుతామని అన్నారు.అన్ని కులాల కుల సంఘాల సహకారం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఉండాలన్నారు. రజకులకి ప్రభుత్వ సంస్థలలో వారికుల వృత్తులు వారికే దోబి సేవలు కల్పించాలని జీవో ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు, కార్యదర్శి,